నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 30 ఏప్రిల్ 2024 | పేజీలు 14

నియోజకవర్గంలో
# పరిటాల కుటుంబం ప్రచారం

పరిటాల సునీత గెలుపు లక్ష్యంగా సాగుతున్న కుటుంబ సభ్యులు

ఓ వైపు చెల్లెలు, ఇంకో వైపు కోడళ్లు, మరోవైపు ఇతర కుటుంబ సభ్యులు



**రాప్తాడు, మేజర్ న్యూస్ :**
ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాప్తాడు నియోజకవర్గం లోని అన్ని వైపులా పరిటాల కుటుంబ సభ్యులు ప్రచారంలో జోరు పెంచారు. ఓ వైపు పరిటాల రవి సోదరి, ఇంకో వైపు కోడళ్లు, మరోవైపు ఇతర కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహిస్తున్నారు. రామగిరి మండలం పేరూరులో పరిటాల రవి పెద్ద కోడలు పరిటాల జ్ఞాన.. అనంతపురం రూరల్ మండలంలోని అక్కంపల్లి పంచాయతీలో పరిటాల రవీంద్ర సోదరి ఉష, చిన్న కోడలు తేజశ్వి తదితరులు ప్రచారం నిర్వహించారు. కురుగుంట పంచాయతీలో పరిటాల శైలజ తదితరులు ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం కుటుంబ సభ్యులంతా ఇంటింటికీ వెళ్తూ టీడీపీ గెలుపు కోసం కృషి చేస్తున్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. ముఖ్యంగా మహిళలకు ఈ పథకాలపై అవగాహన

మిగతా 4లో




## ఆస్పత్రిలో దొంగలు పడ్డారు
# కొత్త డ్రామా!!

దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరుగుతున్నాయి

ఇంటి దొంగల పనేనా అంటూ అనుమానం

దొంగతనంపై భిన్నాభిప్రాయాలు

**అనంతపురం నడిబొడ్డున ఉన్న "ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దొంగలు పడ్డారు" అనే శీర్షికతో సూర్య దినపత్రిక కథనాన్ని ప్రచురించింది. దీంతో ఆసుపత్రి వర్గాలు కొత్త డ్రామాకు తెర లేపాయి. అసలు దొంగతనం జరిగిందా లేదా అనే అనుమానం కలిగించే కొత్త కొత్త ప్రశ్నలను ఉత్పన్నం చేసి మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేలా అధికార యంత్రాంగం కొత్త పథకాన్ని రచించారు. అయితే ఈ అంశానికి సంబంధించి అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.**




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్
నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని ఉన్నతాధి, కారుల కార్యాలయం వద్ద ఏకంగా రూ.లక్షలు విలువచేసే టీవీ అపహరించుకోవడం ఎలా సాధ్యం అనేది చిక్కుముడిలా మారింది.

### కొత్త డ్రామా..

అసలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అందించిన టీవీలో కేవలం అట్టపెట్ట మాత్రమే ఉందా లేక అట్టపెట్టను వదిలి టీవీని ఎత్తుకెళ్లారా? అని దొంగలు పడిన ఆరు నెలలకు విచారం వ్యక్తం చేసిన వైనం అత్యంత హాస్యాస్పదంగా మారింది. సాధారణం గా దొంగతనం జరిగితే తొలుత దానికి సంబంధించిన విచారణ పూర్తి స్థాయిలో నిర్వహిస్తారు. కానీ ఇక్కడ మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేందుకు

02 పేజీలో



సమావేశంలో మాట్లాడుతున్న పెనుగొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉష శ్రీ చరణ్

# సవిత ఓ 840!

నేరాలు-ఘోరాలు-పాపాల్లో ఏపీలోనే టాప్

## ఆమె జీవితమే ఓ అక్రమాల పుట్ట

సొంత కుటుంబానికే న్యాయం చేయలేని నీవు ప్రజలకు ఏం చేస్తావ్?

పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పై ఉషశ్రీ ఫైర్

**పెనుగొండ, మేజర్ న్యూస్:**
తెలుగుదేశం పార్టీ పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన సవిత ఓ 840 అంటూ మాజీ మంత్రి, పెనుగొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉష శ్రీ చరణ్ మండిపడ్డారు. సవిత జీవితమంతా ఓ అక్రమాల పుట్ట అని సొంత కుటుంబానికే న్యాయం చేయలేని ఆమె ప్రజలకు ఏం చేస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోనే ఎమ్మెల్యే నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులలో ఎక్కువ కేసులున్న ఏకైక మహిళవు నీవే అంటూ అందుకు సంబంధించిన ఆధారాలను మీడియా ఎదుట బహిర్గతం చేసింది ఉషశ్రీ. సోమవారం విలేకరుల సమావేశంలో మంత్రి ఉషశ్రీ శరణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పోటీ చేసిన ఎమ్మెల్యేల అభ్యర్థుల అఫిడవిట్‌ను పరిశీలిస్తే ఎక్కువ కేసులు పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత పైన ఉన్నట్లు స్వయాన

మిగతా 3లో



# కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లికార్జున (పాలమల్లి), ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి పై మధుసూదన్ రెడ్డి సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉరవకొండ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉరవకొండ పట్టణంలో ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశం సుభిక్షంగా ఉంటుందని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణ ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి అని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీ అభ్యర్థి వజ్జల మల్లికార్జున గుంతకల్లు నియోజకవర్గ పరిధిలో గుంతకల్లు పట్టణంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం

మిగతా 2లో



## చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు ఎప్పుడో
# బై బై చెప్పేశారు

- ఈ దఫా ఎన్నికల్లో కూటమికి కూడా బై బై నే
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకి 2019 ఎన్నికల్లోనే రాష్ట్ర ప్రజలు బై బై చెప్పేసి జగన్మోహన్ రెడ్డికి అధికారం ఇవ్వడం జరిగిందని.. ప్రస్తుత ఎన్నికల్లో ఓటమికి కూడా ప్రజలు బైబై చెప్పేందుకు సిద్ధమ య్యారని వైసిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యం లోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేస్తున్న ప్రజా పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. సోమ వారం కదిరి మున్సి పల్ పరిధిలోని 35 వార్డు, కదిరి రూరల్ మండల పరిధిలోని మొటుకుపల్లి, కౌలేపల్లి గ్రామాలలోని స్థానిక నాయకులు ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.

మిగతా 3లో



## ఆసుపత్రిలో
# నో పార్కింగ్ !!

- అవస్థలు పడుతున్న రోగులు
- పట్టించుకోని అధికారులు
- దిన దిన గండంగా వ్యవహారం

03

## తాడేపల్లి ప్యాలెస్ నుంచి బటన్లు నొక్కడమే
# జగన్ అభివృద్ధి

ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో లో అమిలినేని



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
అనంతపురం జిల్లా కుందుర్పి మండలం ఎన్ వెంకటాంపల్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని బటన్లు నొక్కడం తప్ప వేరే దేని గురించి ఆలోచించలేదు.. ఆయన నొక్కే బటన్ల వల్ల ఏదో అర కోర అది నెలల

మిగతా 3లో

## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ తప్పని సరి.

### డిఎం,హెచ్ ఓ డాక్టర్ ఈబీ దేవి,

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా నుండి హజ్ యాత్రకు బయలుదేరుతున్న 216 మంది కి ఈనెల 02/05/2024 న ఉదయం8-30 గంటల నుండి అనంతపురం పట్టణంలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఆడిటోరియం నందు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఈ బి దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్.యుగంధర్ మాట్లాడుతూ హజ్ యాత్రకు బయలు దేరు 216 మంది కూడా తప్పనిసరిగా క్యూ ఎం ఎం వి మరియు ఎస్ ఐ వి వ్యాక్సిన్ లను వేయించుకోవాలని కోరారు. హజ్ యాత్రకు అనంతపురం జిల్లా నుండి బయలుదేరుతున్న216 మందికి వ్యాక్సినేషన్ కార్యక్రమా ఏర్పాటు. కు సహకరిస్తున్న జిల్లా వైద్య అధికారులకు హజ్ జిల్లా కమిటీ కన్వీనర్ ముస్తాక్ అహ్మద్ బాకవి ,ఎంఏ మునీర్ భాష, జాఫర్ మొహిద్దిన్ కృతజ్ఞతలు తెలిపారు, అలాగే హజ్ యాత్రకు బయలుదేరు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని జిల్లా కమిటీ తరఫున వారు కోరారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు కంప్యూటర్లో శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. నగర శివారులోని ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో నిరుద్యోగ యువతీ యువకులకు 60 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. వారికి బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఎమ్మెస్ ఆఫీస్, బేసిక్ ట్యాలి, లైఫ్ స్కిల్స్, వర్క్ ప్లేస్ ఎథిక్స్, బేసిక్ స్పోకెన్ ఇంగ్లీష్, కస్టమర్ రిలేషన్షిప్ స్కిల్స్ కోర్సులలో అత్యుత్తమమైన నాణ్యమైన నైపుణ్య శిక్షణ ఉంటుందని తెలియజేశారు. అభ్యర్థులు 20 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని, ఇంటర్మీడియట్ పాస్, డిగ్రీ పాస్/ ఫెయిల్, ఇంజనీరింగ్ పాస్/ఫెయిల్ అర్హత అని తెలిపారు. ప్రతి ఒక్కరికి శిక్షణ సమయంలో మధ్యాహ్న భోజనం అందిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ అందిస్తామని ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 73969 50345, 77807 52418 నంబర్లకు సంప్రదించాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తాం...

### మాజీ మంత్రి సాకే శైలజనాథ్



**గార్లదిన్నె మేజర్ న్యూస్: :** గార్లదిన్నె మేజర్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శైలజనార్ అన్నారు. ఆదివారం ఆయన కల్లూరు పెనకచర్ల మర్తాడు గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగన మల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సాలజనాథ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి చెందు తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు అలాగే రాష్ట్రానిక్ ప్రత్యేక హోదా, వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులకు 5000 రూపాయలు పించను ఇస్తామని తెలిపారు. రైతులకు పెట్టుబడి మీద 50 లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు కావున రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు హస్తం గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బండాలపల్లి ప్రతాపరెడ్డి, మండల కన్వీనర్ ఓబి రెడ్డి, వనమాల నాగరాజు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

### - కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు

#### కర్నాట సరిహద్దు కెపి కుంట చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పై



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు గుమ్మగట్ట పోలీసు స్టేషన్ పరిధిలోని కె పీ కుంట సరిహద్దు చెక్ పోస్టును గుమ్మగట్ట వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఆయనే స్వయంగా వాహనాల తనిఖీల్లో పాల్గొన్నారు. కర్నాటకకు వెళ్లొచ్చే ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా అక్రమంగా తరలించే కర్నాటక లిక్కర్, నగదు, ఇతర కానుకల రవాణలను అరికట్టాలని స్పష్టం చేశారు. చెక్ పోస్టు గుండా వెళ్లే మార్గాలతో పాటు అడ్డదారులపై కూడా నిఘా వేయాలని స్థానిక పోలీసులకు డీఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని అదేశాలు ఇచ్చారు. టి ఎస్ ఎఫ్ సిబ్బంది పాటు సీఐ గుమ్మగట్ట ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కలుగోడు, తాళ్లకెర, బిటిపి, కెపి కుంట గ్రామాల్లో తనిఖీ చేశారు.

## ఎండలు కాలిపోతున్నాయ్.. జాగ్రత్తలు పాటించండి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలు కాలిపోతున్నాయ్, గ్రామస్తులు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, లేదంటే వడదెబ్బ సోకే ప్రమాదం లేకపోలేదని ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెలిగొండ గ్రామంలో వైద్యాధికారి పివి అనికేత్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు వడదెబ్బ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎవరు వ్యవసాయ, ఉపాధి పనులకు వెళ్ళవద్దని సూచించారు. ఎండలో ఎక్కువ తిరగడం, నీరు సక్రమంగా తీసుకోకపోవడం వలన శరీర ఉష్ణోగ్రత పెరిగి, శరీరంలో నీటి శాతం తగ్గి వడదెబ్బ సోకే అవకాశం ఉందని తెలిపారు. తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, నీరసంగా ఉండటం లాంటివి వడదెబ్బ లక్షణాలుగా గుర్తు చేశారు. వడదెబ్బ తగిలిన బాధితులను వెంటనే నీడ పాటున చేర్చి గాలి తగిలే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తడి బట్టను చల్లటి నీటిలో తడిపి శరీరమంతా తుడవాలని చెప్పారు. వీలైనంత త్వరగా బాధితున్ని ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించాలన్నారు. ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని తరచూ తీసుకుంటే మేలన్నారు. పనులు అత్యవసరం అనుకుంటే తలపై టోపీ, లేదా రుమాలు ధరించాలని, గొడుగు వాడితే ఎండ నుంచి కొంత ఉపశమనం కలుగుతుంది దిశా నిర్దేశం చేశారు. గర్భవతులు, వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఎండలో తిరగకూడదని, ఇలాంటివారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఎక్కువని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యు ఎల్ హెచ్ పి జ్యోతి, ఆరోగ్య సహాయకులు ఎం. నాగరాజు, ఏఎన్ఎం నాగేశ్వరి, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది శాంతా కుమారి, సాలెమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరణం హరికృష్ణ సస్పెన్షన్ను ఎత్తివేయాలి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తన అభిప్రాయం చెప్పినందుకు ఫోర్టో చైర్మన్, నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ ను సస్పెండ్ చేయడం సరికాదని వెంటనే సస్పెండ్ ఎత్తివేయాలని జిల్లా ఫోర్టో చైర్మన్ ఎం .లక్ష్మీనారాయణ, సెక్రటరీ జనరల్ వెంకట నారాయణ రెడ్డి , రాష్ట్ర ముఖ్య సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, టీటీడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, బీసీ టు యు రాష్ట్ర అధ్యక్షులు బీరప్ప, కే టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈరాలప్ప,ఎస్ ఎల్ టి ఏ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వై. ఆదిశేషయ్య ,వేణుగోపాల్, ఎన్ టి ఏ జిల్లా అధ్యక్షులు పివి. శ్రీనివాసులు,బి సి టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివమూర్తి, క్రిష్టప్ప, టిటిడబ్ల్యుటిఏ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జి యు ఎస్ అధ్యక్ష ,కార్యదర్శులు గుజ్జల శివయ్య, డెగావత్ రవీంద్రనాథ్ , ఏపీ ఎస్ ఇ ఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేశవ్ ,శ్రీనివాసులు ప్రకటనలో కోరారు. ఇది ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమేనని, మానవ హక్కుల ఉల్లంఘనేనని తెలిపారు. కరణం హరికృష్ణ పత్రికలో తన అభిప్రాయాన్ని చెబుతూ జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియదు అని, ఉపాధ్యాయులు యాప్లభారంతో ఇబ్బంది పడుతున్నారని, జిపిఎస్ ప్రవేశపెట్టారని, పి ఎఫ్ రుణాలు రెండేళ్లయిన మంజూరు కాలేదని చెప్పారు. తన అభిప్రాయంలో ఎక్కడా ఎవరికి అనుకూలంగా కానీ వ్యతిరేకంగా కానీ తన అభిప్రాయాన్ని వెల్లడించలేదన్నారు. అయినా సస్పెండ్ చేయడం ఏమాత్రం సమంజసం కాదని వెంటనే సస్పెండ్ ఎత్తివేయాలని అధికారులను ప్రకటనలో కోరారు. ఎన్నికల కోడ్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి)పార్టీలకు, పార్టీ అభ్యర్థులకు వర్తిస్తుందని చెప్పారు. ఎవరైనా ఉద్యోగులు పార్టీలకు అనుకూలంగా మాట్లాడినా, అంటకాగినా ఎన్నికల నిబంధనల, నియమావళిని ఉల్లంగించినట్లు అవుతుందని వివరించారు. అంతేకాని ఎన్నికల కోడ్ ఉందని పౌర సమాజం నిశ్శబ్దావస్థలో, నిద్రావస్థలో, సుప్తావ స్థలో ఉండాలని ఎక్కడా చెప్పబడలేదన్నారు. ఎవరికి అనుకూలం గా కానీ, వ్యతిరేకంగా కానీ అభిప్రాయం చెప్పని కరణం హరికృష్ణ సస్పెండ్ సరికాదని ,వెంటనే సస్పెండ్ ఎత్తివేయాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో లైన్ మెన్ మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని ఎస్కే యూనివర్సిటీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో లైన్మెన్ గంగరాజు మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తాడిమర్రి లైన్మెన్ ఇంకా పని చేస్తున్న అతను విధులు ముగించుకొని ఇంటికి చేరుకున్నాడు. తన నివాసంలో లైట్ వేసేందుకు వెళ్ళగా పక్కనే ఉన్న విద్యుత్ గీజర్ ను పట్టుకోగా అందులోకి విద్యుత్ ప్రసరించడంతో విద్యుత్ షాక్ కు గురయ్యాడు. దీంతో తెల్లవారుజామున అతని భార్య గమనించి అతని లేపేందుకు ప్రయత్నించగా ఆమెకు కూడా విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఆమె విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని టవర్ క్లాక్ సమీపంలో ద్విచక్ర వాహనంలో నుంచి పడి నగరానికి చెందిన శివయ్య అనే వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా అతనికి ఒక్కసారిగా మబ్బు రావడంతో అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో అతని తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త డ్రామా!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆనాడు అందించిన వాటిలో అట్టపెట్టెలో టీవీ ఉందా లేదా? అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనికి ఆనాడు వాటిని తన స్వహస్తాలతో హ్యాండ్ ఓవర్ చేసుకున్న అధికారి వాటి గురించి పట్టించుకోక కనీసం చూడకుండా వాటిని హ్యాండ్ ఓవర్ చేసుకున్నారా అని ప్రతి ఒక్కరి నోట వినిపిస్తోంది.

### ఇంటి దొంగల పనేనా..?

మొత్తం వ్యవహారంలో అత్యంత కీలకంగా భావించేందుకు ఆసుపత్రిలో కీలకమైన వ్యక్తులు ఇందులో భాగస్వాములుగా ఉండి ఈ కార్యకలాపాన్ని అత్యంత చాకచక్యంగా నడిపినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. వారికి ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల పూర్తి సహకారం ఉండడంతోనే వారు ఈ కార్యక్రమాన్ని ఎలాంటి అనుమానం అభద్రత భావం లేకుండా చక్కదిద్దారని తెలుస్తోంది. సాధారణంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో గతంలో కూడా ఫ్యాన్లు నీటి కుళాయిలు ఇతర చిన్న చిన్న సామాగ్రిని ఎత్తుకెళ్లేవారు. దీంతో అప్రమత్తమైన ఆసుపత్రి వర్గాలు ఆయా విభాగాలకు సంబంధించిన తాళం చెవులను ప్రధాన కార్యాలయంలో అందించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అప్రమత్తమైన దొంగలు ఏకంగా ప్రధాన కార్యాలయంలోని పెద్ద వస్తువుని ఎత్తుకెళ్లి వారికి సవాలు విసిరారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత కీలకంగా ఉన్న సెక్యూరిటీ సిబ్బంది ఈ మొత్తం వ్యవహారంలో ఎలాంటి పాత్ర పోషించారు వారి కథాకమామిషు ఎలా ఉంటుంది అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఆసుపత్రిలో ఏ చిన్న అలికిడి జరిగినా వారి కనుసన్నలలోనే ఆసుపత్రి ఉంటుంది. 120 మంది సెక్యూరిటీ సిబ్బంది జెడ్ కేటగిరి సూపర్వైజర్లు వారి పై అధికారులు ఇంతమంది కళ్ళు కప్పి టీవీని ఎవరు ఎత్తుకెళ్లారు అనేది మిలియన్‌డాలర్ల ప్రశ్న. ఇందులో వారి పాత్ర కీలకమని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారి కంట పడకుండా వారికి విషయం తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపినట్లు ఉండదని భావిస్తున్నారు. దీంతో ఇంట్లో దొంగలను దేవుడైన పట్టలేడని అనే నానుడిని వారు నిజం చేసినట్లు అందరూ భావిస్తున్నారు. అయితే ఈ వ్యవహారం ఇంతటితో ముగుస్తుందా లేక మరోసారి దొంగతనం జరిగి మరో సవాలును విసురుతారా అనేది వేచి చూద్దాం.

## కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం

▸▸ మొదటి పేజీ తరువాయి



అన్ని వర్గాల వారిని మోసం చేసి అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం కల్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి హస్తము గుర్తు ఓటు వేసి గెలిపించాలన్నారు.

## తాడేపల్లి ప్యాలెస్ నుంచి బటన్లు నొక్కడమే జగన్ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

తరువాత అందేవి. చంద్రబాబు వస్తే ఆయన చెప్పిన సమయానికే ఎలాంటి సంక్షేమ పథకం అయిన లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ అవుతాయి. పోలవరం మన రాష్ట్ర జీవనాడి అది పూర్తి కావాలంటే కేంద్ర సహకారం అవసరం అందుకే ఎన్డిఏలో భాగస్వామ్యులు అయ్యాము, కూటమి ఏర్పడటానికి పవన్ కళ్యాణ్ ముఖ్య భూమిక పోషించారు.. రాబోయే కూటమి ప్రభుత్వంలో కచ్చితంగా అభివృద్ధి అనేది చూస్తాము. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా, సూపర్ సిక్స్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి వేయించి తాగడానికి నీరు అందించి సమస్య తొలగిస్తా, గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించి, అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించి అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కుందుర్పి మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## బై బై చెప్పేశారు

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బుల్ మాట్లా డుతూ హామీల అమ లు గురించి టిడిపి నాయకులు మాట్లా డుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నా యని ప్రజలే నవ్వుకుం టున్నారు.రాజకీయాలలో రౌడీయిజం చేయా లని చూస్తున్న టిడిపి, జనసేన నాయకులు అధికారంలోకి వస్తే ప్రజ లకు మేలు చేస్తామని చెప్పకపోగా వైఎస్ ఆర్సిపి నాయకులు అంతు చూస్తామని బెదిరిస్తున్నారన్నారు. 14 ఏళ్ల మీ నాయకుడి పాలనలో పేదలకు ఫలానా మంచి చేశా మని చెప్పుకోవడానికి ఒక పథకమైనా ఉందా? ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమ లు చేయడం చేతకాక మేనిఫెస్టోని మాయం చేసిన ఘనుడు మీ చంద్రబాబు అయితే మాట తప్పితే ఓటు వేయద్దని చెప్పిన దమ్మున్న ముఖ్య మంత్రి జగన్ అన్నారు. తప్పుడు హామీలు, అబద్దపు మాటలు చెప్పి అడ్డదారుల్లో అధికారం చేపట్టాలని చూస్తున్న కూటమి సభ్యులకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.అమలుకు సాధ్యమయ్యే హామీలను జగనన్న ఇస్తుంటే ఓర్వలేని టిడిపి నాయకులకు భయం పట్టుకుందని ఆరోపించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మున్సి పల్ చైర్మన్ పరికి షాదిక్ భాషా, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, పార్టీ యువ నాయకులు ప్రణీత్ రెడ్డి, జడ్పిటిసి భుక్యా రాధాకృష్ణ నాయక్, కౌన్సిలర్ మురళి, జంపాల నాగేంద్ర, శీన, అశోక్ గిరిధర్, సర్పంచ్ రాము, ఎంపీటీసీ లోకేష్, స్థానిక వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కర్నాటక నుండి జిల్లాలోకి ఏవీ అక్రమ రవాణా జరగకుండా గట్టి నిఘా వేయాలి

### ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

**: కళ్యాణదుర్గం డీఎస్పీ బి శ్రీనివాసులు**

**కర్నాటక సరిహద్దు గాలి మారెమ్మ చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన కళ్యాణదుర్గం డీఎస్పీ**



రాయదుర్గం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని పైతోట గాలి మారెమ్మ సరిహద్దు చెక్ పోస్టును కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయనే స్వయంగా వాహనాల తనిఖీల్లో పాల్గొన్నారు. కర్నాటకకు వెళ్లొచ్చే ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా అక్రమంగా తరలించే కర్నాటక లిక్కర్, నగదు, ఇతర కానుకల రవాణలను అరికట్టాలని స్పష్టం చేశారు. చెక్ పోస్టు గుండా వెళ్లే మార్గాలతో పాటు అడ్డదారులపై కూడా నిఘా వేయాలని స్థానిక పోలీసులకు డీఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని అదేశాలు ఇచ్చారు. డీఎస్పీతో పాటు రాయదుర్గం రూరల్ సి.ఐ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

## సురేంద్ర బాబుకు మద్దతుగా వైసీపీని వీడి టీడీపీలోకి చేరిన 80కుటుంబాలు



శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రం నుంచి వైసీపీకి చెందిన 80 కుటుంబాలు వైసీపీ మేనిఫెస్టోతోనే జగన్ మోసం చేసాడని. బూదిడ మల్లికార్జున బలిజ శేఖర్ మాజీ కో ఆప్షన్ మెంబర్ తాహీర్ బాషా, బోయ బసప్ప, సజ్జల శ్రీనివాసులు, కురువ మాయల మరి స్వామి, మల్లికార్జున ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు.పార్టీలోకి చేరిన వారిని సురేంద్ర బాబు తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

## ఆసుపత్రిలో నో పార్కింగ్ !!

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పేరుకే పెద్ద ఆసుపత్రి ఇక్కడ నో పార్కింగ్.. అత్యవసరం కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వస్తే వారి వారి ద్విచక్ర వాహనాలు కార్లు ఎక్కడ పెట్టాలో తెలియని పరిస్థితి. దీంతో ఎక్కడికక్కడ పత్రిలోని ప్రధాన రహదారుల వెంబడి అస్తవ్యస్తంగా వాహనాలను పెడుతుండడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎటు నుంచి వెళ్లాలో అర్థం కాని పరిస్థితిలో తీవ్ర ఆవేదనతో వెనుతిరుగుతున్న వైనాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కేవలం నామమాత్రపు అధికారులు నామమాత్రపు సిబ్బంది రోజుల తరబడి ఆసుపత్రిని అత్యంత అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకొని డబ్బాలు కొట్టడమే తప్ప వారు చేసింది ఏమీ లేదు. హాస్పిటాలిటీ లో భాగంగా అత్యంత కీలకంగా వ్యవహరించాల్సిన ఉన్నతాధికారులు కేవలం కార్యాలయంలో బాతాఖానీ కొట్టుకుంటూ కాలాన్ని గడిపేస్తున్నారు. వారి నిర్లక్ష్యం అలసత్వం కారణంగా ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అడిగే వారు లేరని ప్రశ్నించే వారు కూడా కరువయ్యారని ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతోంది. ఎవరికి చెప్పినా గోడు వినేవారు లేరంటూ ఆవేదన చెందుతున్నారు. ప్రధాన విభాగాల ఎదుట వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలను పెట్టి వెళ్ళిపోతున్నారు. దీంతో ఆయా విభాగాల వద్ద రోగులు పదరాని పాట్లు పడుతున్నారు. గతంలో పార్కింగ్ ను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఏర్పాటు



చేశారు. అనంతరం ఆ ఊసే ఎత్తకపోవడంతో ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పార్కింగ్ పెద్ద తలనొప్పిగా మారింది.

### ఓ పి లోకి వెళ్లాలంటే ఫీట్లు చేయాల్సిందే !!

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఒకటవ నంబర్ ఓపి లోకి వెళ్లాలంటే ఫీట్లు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఓ పిలోకి వెళ్లే దారిలో అడ్డంగా ద్విచక్ర వాహనాలను పార్క్ చేస్తున్నడంతో అక్కడి నుంచి వచ్చే రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు అక్కడ అత్యంత ప్రమాదకరంగా పరిస్థితి నెలకొంది.. వీటిపై పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తి నిర్లక్ష్యం చేస్తుండడంతో అత్యంత దరిద్రంగా పరిస్థితి మారింది. ఈ అంశానికి సంబంధించి పలుమార్లు ఉన్నతాధికారులకు నివేదించిన వారు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి మరింతగా దిగజారింది. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సవిత ఓ 840!

మొదటి పేజీ తరువాయి

ఆమె 17 కేసులు ఉన్నట్లు ఆపిడవి ట్ లో పేర్కొన్నారనీ చెప్పుకొచ్చారు. లోకల్ నాన్ లోకల్ గురించి మాట్లాడే అర్హత ఆమెకు లేదని తన సొంత కుటుంబీకులను మోసం చేసి తప్పుడు పత్రాలు సృష్టించి తన వదినకు వారి కుటుంబ సభ్యులకు మోసం చేసిన ఘనత సవితదే అన్నారు. లోకేష్,గుమ్మనూరు జయరాం, పవన్ కళ్యాణ్,బాలకృష్ణ లోకలా? అంటూ ఆమెను సూటిగానే ప్రశ్నించారు. 420,ఫోర్జరీ, ఛీటింగ్ కేసులు ఉన్న సవిత ఇలా మాట్లాడటం కరెక్టేనా పెనుకొండలో సవిత అనే మహిళ తెదేపా తరపున నిలబడిందని,ఐతే ప్రభుత్వానికి ఆమే ఇచ్చిన అఫిడివిట్లో డాటర్ ఆఫ్ ఉందని,ఆమే పై ఎన్నో కేసులున్నాయని, వాటిని నేను పలు కేసుల విషయాల్లో అభ్యంతరం పెట్టాను పలు కేసులు కూడా ఆమె చూపలేదని అన్నారు. పెనుకొండ ప్రజలు ఇది గమనించాలన్నారు,నేనూ గర్వంగ చెబుతున్న నా పేరూ ఉషశ్రీ చరణ్ నా భర్త పేరు శ్రీ చరణ్ నేను అఫిడవిట్లో కూడా పేర్కొన్నాను. అయితే టిడిపి అభ్యర్థి సవితమ్మ అఫిడవిట్లో వారి భర్త పేరు కనబడకుండా తండ్రి రామచంద్ర రెడ్డి పేరు కనపరిచారు. ఆమె పైన డొమెస్టిక్ వైలెన్స్ కేసులు ఉన్నాయి. తన సొంత వదినను హింసించి మానసికంగా ఆమెను పలు రకాలుగా ఇబ్బంది పెట్టిన ఘనత సవితమ్మది అన్నారు.

51 బార్ 21 ఆ కేసు కూడా చూప లేదని ఆమె పేర్కొన్నారు. కచ్చితంగా హైకోర్టుకు వెళ్లి ఈ కేసును అప్పుడు వీటిలో కూడా కొన్ని కేసులు చూపించలేదని మేము హైకోర్టును ఆశ్రయించి న్యాయపరంగా పోరాడుతానని ఆమె పేర్కొన్నారు. సొంత కుటుంబానికి న్యాయం చేయలేని సవితమ్మ పెనుగొండ పట్టణ ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తావని ఆమె విమర్శించారు. ఆమెకి ఆంధ్రాలోనే కాకుండ కర్నాటకలో కూడా కేసులు ఉన్నాయని,చాలా కేసులుండి ఫోర్జరీ,420 కేసులు ఉన్న తేదేపా అభ్యర్థి లోకల్, నాన్ లోకల్ అంటున్నావు .మరి పవన్ కళ్యాణ్ లోకలా . బాలకృష్ణ లోకలా. దగ్గుపాటి వెంకట ప్రసాద్ లోకలా, పల్లె సింధూర లోకలా, ఆ బిజెపి అభ్యర్థి ధర్మవరం సత్య కుమార్ లోకలా? టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు లోకలా, లోకేష్ బాబు లోకలా, వీరంతా టిడిపిలో ఉన్నారు కదా? మాట్లాడేటప్పుడు ప్రతి ఒక్కటి ఆలోచన చేసి మాట్లాడాలని ఆమె విమర్శించారు.అసలు నీవు నిజమైన లోకలా అంటు మండి పడ్డారు.

### నేను కూడా బీసీ అభ్యర్థినే!!

పెనుకొండలో సవితమ్మ ఎలా బీసీ అభ్యర్థి .అలాగే నేను కూడా బీసీ అభ్యర్థిని ఈ విషయాన్ని పెనుకొండ పట్టణ ప్రజలు తెలుసుకోవాలని ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు . పెనుకొండ పట్టణ పరిధిలోని కియా పోలీస్ స్టేషన్లో ఒక కేసు. లేపాక్షిలో ఒక కేసు. బెంగళూరులో ఒక్క కేసు. కదిరిలో ఒక కేసు . రొద్దంలో ఒక కేసు ఇలా ఎన్నో కేసులు నమోదయాయని అన్నారు.అంతే కాకుండా సవిత నామినేషన్లో అపద్దాలు చెప్పిందని, గ్రావెల్ దొంగతనం చేసిన కేసు గవర్నమెంట్ కు సంబంధించిన గ్రేవీలను దొంగతనం చేసి కేసు నమోదైన విషయం నిజమా కాదా అని నేను అడుగుతున్నాను.

175 నియోజకవర్గాలలో మీ అభ్యర్థులందరు లోకలా అంటు మండిపడ్డారు. అనవసరంగా మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన నా పైన అనవసరమైన ఆరోపణలు చేస్తూ ఫ్లెక్సీలు చింపేస్తూ వాటిని తగలబెడుతూ అనేక రకాలుగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె ఒక మహిళ అయి ఒక మహిళ పైన అసభ్యకరంగా మాట్లాడి తిట్టి ఆమె పైన కేసులు పెట్టించి మరీ పెనుగొండ అభ్యర్థిగా పోటీ చేస్తూ ఒక మహిళగా ఉన్న నీవు మహిళలకు ఏమి న్యాయం చేస్తావని అన్నారు. ఆమెకు ఫోర్జరీ 420 –840 సవితమ్మ అనే పేరు కూడా ఉంది. చీటింగ్ కేసులు ఆమెపై ఉన్నాయన్నారు. చాలామంది రాష్ట్రంలో పోటీ చేస్తున్నారని చాలామంది మహిళలు వైసిపి టిడిపి జనసేన పార్టీలలో పోటీ చేస్తున్నారు వారందరి అఫిడవిట్ డౌన్లోడ్ చేసి చూస్తే ఇన్ని కేసులు ఉన్న ఏకైక మహిళ ఎవరు అంటే పెనుగొండ టిడిపి అభ్యర్థి సవిత అని పేర్కొన్నారు. వారి అన్న భార్య చిన్న వయసులోనే భర్తను పోగొట్టుకోగా, ఆమెకు కూడా ఏమాత్రం ఆస్తి ఇవ్వకుండా అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టారు. ఆమెపై కూడా హిందూపూర్ కోర్టులో సవితమ్మ షూట్ వేసినది. ఆ కేసు పెండింగులో ఉన్నదని అన్నారు. అలాగే గృహహింస చట్టం కింద అనంతపురం కోర్టులో ఒక కేసు పెండింగ్లో ఉందని అన్నారు. అది కూడా అఫిడవిట్లో చూపలేదని, ఇలా ఎన్నో కేసులు ఆమె చూపించలేదని పేర్కొన్నారు. ఆమె ఆస్తి వివరాలు కూడా తప్పుడు లెక్కలు చూపించారని అన్నారు. దీనిపైన న్యాయబద్ధంగా మేము హైకోర్టులో చట్టపరంగా పోరాడుతామని ఆమె పేర్కొన్నారు.

నేను మంచి చేశానని చెప్పుకుంటున్న సవితమ్మ ఈమె ఒక వార్డ్ మెంబర్ కూడా గెలవదని ఈమెపై ఇన్ని కేసులు ఉంటే ఈమెని అసెంబ్లీకి పంపిస్తే పెనుగొండ నియోజకవర్గ ప్రజలను అన్ని రకాలుగా దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రజలకు గుర్తు చేశారు. ఆమె తల్లి కూడా కేసు పెట్టారని అన్నారు. ఇక్కడ ఉన్న వారి కుటుంబాన్ని కూడా ఆమె పోషించకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టిన దాఖలాలు ఉన్నాయని ఆ విషయం పెనుకొండ నియోజకవర్గ ప్రజలకు అందరికీ తెలుసు అని అన్నారు. పెనుకొండ నియోజకవర్గ ప్రజలు బాగా ఆలోచించి వైసీపీకి ఓటు వేసి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల వేళ వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ శ్రీనివాసులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని ఎన్ హనుమాపురం పరిసర ప్రాంతాల్లో సోమవారం ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ నిర్వహించారు. మండలంలోనీ ఎన్ హనుమాపురం సమస్యాత్మక గ్రామంగా పేరు ఉంది ఆ గ్రామానికి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు వాహనాలలో డబ్బు గాని కర్ణాటక మద్యం గాని తరలిస్తారని ఈ తనిఖీలు చేపట్టామని తెలిపారు.



# నీళ్లు తీసుకువచ్చి ప్రజలకు మంచి చేస్తాం

### ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో లో అమిలినేని



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కుందుర్పి మండలం శీగలపల్లి, మలయ నూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచా రనికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదం వల్లే కళ్యాణదుర్గం ప్రాంతానికి జీవనాడి అయిన బీటీపీ కాలువ పనులు ఆలస్యం అయిందని, తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆయన్ని ఒప్పించి కాలువ పనులు వేగవంతంగా కుందుర్పి బ్రాంచ్ కేనాల్ పూర్తి చేసి ఈ ప్రాంతంలోని అన్ని చెరువులకు నీళ్లిచ్చి ప్రజలకు మంచి చేస్తామని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా, సూపర్ సిక్స్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి వేయించి తాగడానికి నీరు అందించి సమస్య తొలగిస్తా, గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించి, అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించి అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కుందుర్పి మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పరిటాల కుటుంబం ప్రచారం

⏩ మొదటి పేజీ తరువాయి



కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా స్పందన చూస్తుంటే.. కచ్చితంగా టీడీపీ విజయం ఖాయ మనిపి స్తోందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి తప్పు చేశామని చాలా మంది చెబుతున్నారన్నారు. పరిటాల సునీత ద్వారానే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు స్పష్టంగా చెబుతున్నారన్నారు. టీడీపీ గెలుపు కోసం చాలా మంది స్వచ్ఛందంగా పని చేస్తున్నారన్నారు.

## అనంతపురం నాల్గవ మరియు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నాల్గవ మరియు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సోమవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్నికల వేళ...క్షేత్రస్థాయి పరిస్థితుల అవగాహన/పరిశీలనలో భాగంగా ఈ రెండు పోలీసు స్టేషన్ లను విజిట్ చేశారు. ఈ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలు, కాలనీల్లో ఉంటున్న సమస్యలు... ముఖ్యంగా శాంతిభద్రతల గురించి ఆరా తీశారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలు, అల్లర్లు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పరిస్థితులు కల్పించాలన్నారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. మద్యం, డబ్బు, ఎన్నికల ఉచితాలు అక్రమ రవాణా జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద అవాంఛనీయ ఘటనలు, అక్రమాలకు తావు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు.కేసుల నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తులపై సమీక్షించారు. ఎస్పీతో పాటు సి.ఐ ప్రతాప్ రెడ్డి, ధరణీ కిశోర్ లు ఉన్నారు.





# స్వంతపార్టీ నాయకులంటే తోపుదుర్తి కుటుంబానికి అలుసు

### కనీసం మర్యాద ఇవ్వరు
### అలాంటి పార్టీలో నాయకులు ఎలా ఉంటారు
### అందుకే మా పార్టీలోకి వస్తున్నారు
### ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు
### వైసీపీ నుంచి మరో 80కుటుంబాలు టీడీపీలోకి చేరిక

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఏ రోజైనా వైసీపీ నాయకుల్ని గౌరవించి ఉంటే.. వారు ఈరోజు పార్టీలో ఉండేవారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ప్రజలతో పాటు సొంత పార్టీ నాయకులను కూడా వేధించారు కాబట్టే.. వారంతా మా పార్టీలోకి వస్తున్నారని అన్నారు. తాజాగా రాప్తాడు నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 80కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వెంకటాపురం క్యాంప్ కార్యాలయం పరిటాల సునీత సమక్షంలో నసన కోట, కొత్తగాదిగకుంట, మాదాపురం, రామగిరి, తిమ్మాపురం గ్రామాలకు చెందిన 25కుటుంబాలు పార్టీలో చేరాయి. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో అక్కంపల్లి, భోగినేపల్లి, రాప్తాడు గ్రామాలకు చెందిన 40 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పరిటాల సిద్దార్థ ఆధ్వర్యంలో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో కందుకూరు, పూలకుంట గ్రామాలకు చెందిన 15కుటుంబాలు పార్టీలో చేరారు. వీరందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో తమకు ఎలాంటి ప్రధాన్యం ఇవ్వలేదని.. పరిటాల సునీత ద్వారానే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్న ఉద్దేశ్యంతోనే పార్టీలో చేరినట్టు వారు వివరించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గెలుపు కోసం పని చేసిన వారు కూడా నేడు ఆయన ఓడిపోవాలని కోరుకుంటున్నారన్నారు. ఇంత వ్యతిరేకత తెచ్చుకున్న నాయకుడు ఎవరూ ఉండరని ఆమె కామెంట్ చేశారు.



# 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

### పెద్దవడుగూరు మండలంలో టిడిపి జెండా ఎగురవేస్తాం : టిడిపి నాయకులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు మండల పరిధిలోని రావులుడికి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైసిపి ని వీడి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కుటుంబ అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి సమక్షంలో సోమవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా జేసీ అస్మిత్ రెడ్డి టిడిపి కండువా కప్పి సా గర్వంగాపార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన అనంతరం కంబయ్య, కుళాయి స్వామి, పవన్ కళ్యాణ్, చంద్రశేఖర్, వెంకట నారాయణరెడ్డి, హరి, సూరి, కుళాయి, సన్నీర్, కాశి, చెన్నయ్య కార్యకర్తలు మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి జేసీ ఫ్యామిలీతోనే సాధ్యమని అందువల్ల జేసీ అస్మిత్ రెడ్డిని గెలిపించుకోవడానికి పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి అధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటామని పెద్దవడుగూరు మండలంలో టిడిపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### గాంధీనగర్ లో పర్యటించిన జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి పట్టణంలోని గాంధీ నగర్ లో సోమవారం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, జెసి అభిమానులు పాల్గొన్నారు.





# వైయస్ జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజలు విసిగిపోయారు...

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా
### ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్ ఐదేళ్ల వైకాపాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, ఇండియా కూటమిని ఆదరించాలని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధన సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధు సూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ యువ నేత నిఖిల్ నాథ్ రెడ్డి, ఇండియా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి వై. మధుసూదన్ రెడ్డి ఉరవకొండ పట్టణంలోని ఒకటి, పదుకొండో వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే గ్యారెంటీలను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో హామీలను వైయస్ జగన్ నెరవేర్చిన పాపాన పోలేదని విమర్శించారు. ప్రస్తుత మేనిఫెస్టో ప్రజలకు ఒరగబెట్టేది ఏదీ లేదని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హెూదా సాధనలో వైఎస్ జగన్ కేంద్రానికి మోకరిల్లి చతికిల పడ్డారని తెలిపారు. మద్యపాన నిషేధం చేయలేదని, ప్రతి జనవరికి జాబ్ క్యాలెండర్ విడుదలకు నోచుకోలేదని గుర్తు చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయలేదని, వైకాపా కార్యకర్తలకు వాలంటీరు ఉద్యోగాలు ఇచ్చి వాటిని ప్రభుత్వ ఉద్యోగులుగా నిరుద్యోగ యువతను మభ్య పెట్టినట్లు మండిపడ్డారు. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. తీవ్ర వర్షాభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోలేదన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని, ప్రభుత్వ వ్యతిరేక చర్యలను ప్రశ్నించే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలను అక్రమ కేసులతో భయపెట్టి, అనచివేత చర్యలకు ఓడిగట్టారని విమర్శించారు. వజ్రకరూర్ మండలం పందికుంట గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తనయుడు వై. అవినాష్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇండియా కూటమి అభ్యర్థులను ఆదరించాలని, హస్తం గుర్తుకు తమ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా యువనేత వై. అవినాష్ రెడ్డికి గ్రామస్తులు అడుగడుగున నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి విరుపాక్షి, ఏపీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ శ్రీకాంత్ వర్మ, ఇండియా కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 4న కేంద్రమంత్రి పీయూష గోయల్ ధర్మవరం రాక



ధర్మవరం మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర జౌళి శాఖ మంత్రి పియూష గోయల్ మే 4వ తారీఖున ధర్మవరం విచ్చేస్తున్నట్లు ఎన్డీఏ బిజెపి అభ్యర్థి సత్య ప్రకాష్ యాదవ్ పేర్కొన్నారు. తాను మాటలు మనిషి కాదని చేతల మనిషిని నిరూపించుకోవడానికి కేంద్రం మంత్రుల సైతం ధర్మవరానికి తీసుకొస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నామినేషన్ల సమయంలో వీకే సింగ్ రాక వల్ల పలు గ్రామాలను కలుపుతూ బైపాస్ రోడ్లకు స్పష్టమైన హామీ ఇవ్వగా ప్రస్తుతం రానున్న చేనేత కేంద్ర మంత్రి పీయూష గోయల్ ద్వారా చేనేత క్లస్టర్, చేనేత బ్యాంకు, తదితర కేంద్ర పథకాలు ధర్మారానికి వచ్చేలా స్పష్టమైన హామీలు పొందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. తాను ఎక్కడున్నా ధర్మవరం అభివృద్ధి పైనే తన ధ్యాసంతో ఉంటుందదానికి కేంద్ర మంత్రులను రప్పించడమేనన్నారు. పీయూష గోయల్ పర్యటనను ప్రతి ఒక్క ఎన్ డి ఏ ఉమ్మడి కార్యకర్తలు ప్రజలు చేనేతలు విరివిగా హాజరై ఆయన పర్యటనను విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఎండోస్కోపీ పరికరం అందజేత

**– తాడిపత్రి ఆర్జాస్ స్టీల్ వితరణ**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తాడిపత్రి ఆర్జాస్ స్టీల్ కంపెనీ ఆధ్వర్యంలో ఎండో స్కోపీ పరికరాన్ని సోమవారం అందజే శారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగ ణంలోని గ్యాస్ట్రో ఎంట్రాలజీ డిపార్ట్మెంట్ కు పరికరాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్జాస్ స్టీల్స్ వైస్ ప్రెసిడెంట్ కంట్రీ హెడ్ మాక్సి ఫెర్నాండెజ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్జాస్ స్టీల్స్ రంజన్ ఠాకూర్ నరేందర్ సంధింగ్ లక్ష్మీనారాయణ కార్యక్రమానికి విచ్చేసి ప్రభుత్వ సర్వజన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తమ వంతు సహకారాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ బ్రహ్మానందం, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ ప్రణీత్, డాక్టర్ బెనెడిక్టా, డాక్టర్ కళ్యాణ్, ఆలంబన జనార్ధన్, సప్తగిరి కాంఫర్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎడ్ సెట్‌కు దరఖాస్తు చేసుకోండి : డీఈఓ

పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్ : డీఎడ్ 2024 ఎంట్రన్స్ పరీక్షకు ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు టీచర్ ట్రైనింగ్ రెండు సంవత్సరాల శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి పేర్కొన్నారు. ఆమె సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రెండు సంవత్సరాలు డి ఎడ్ కోర్సు చేయడానికి ఎంట్రెన్స్ రాయుటకు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఆసక్తి గల విద్యార్థులు CSE AP GOV.IN సైట్ నందు ఆన్లైన్లో 9 .5 .2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఇఓ మీనాక్షి తెలిపారు.

## సమస్యాత్మక గ్రామాలలో పర్యటించిన అదనపు ఎస్పీ

**– ప్రశాంత ఎన్నికలకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలైన పిల్లిగుండ్ల కాలనీ, ఆలమూరు, కామారుపల్లి, కొడిమి, నరసనాయనికుంట, తాటిచెర్ల గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలతో మాట్లాడారు. ఎన్నికల ప్రశాంత నిర్వహణకు అందరూ సహకరించాలని కోరారు. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం నిర్భయంగా ఓటు వేయవచ్చని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ గొడవలు, అల్లర్ల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎన్నికవ నియమ నిబంధనలు అందరూ తప్పకుండా పాటించాలన్నారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. అదనపు ఎస్పీతో పాటు అనంతపురం రూరల్ సి.ఐ రామకృష్ణారెడ్డి వెళ్లారు.



## కల్లూరులో యాదవుల ఆత్మీయ సమావేశం

**– బీసీల అభివృద్ధి వైఎస్ జగన్‌తోనే సాధ్యం..మాలగుండ్ల శంకర నారాయణ**

**– సమావేశంలో పాల్గొన్న పైలా నరసింహయ్య,ఎమ్మెల్సీ మంగమ్మ,ఆలూరు సాంబశివారెడ్డి**





**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో ని ఆర్ఎస్ కల్లూరు గ్రామంలో యాదవుల ఆత్మీయత సమావేశం అనంతపురం వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మరియు యాదవ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఆత్మీయత సమావేశానికి అనంతపురం వైఎస్ఆర్ సిపి ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ,ఎమ్మెల్సీ మంగమ్మ , అనంతపురం వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారుల ఆలూరు సాంబశివారెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా అనంతపురం వైఎస్ఆర్ సిపి ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు ప్రాధాన్యత కల్పించిన నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు అని తెలిపారు.బీసీలీ రాజకీయంగా అభివృద్ధి జరగాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని తెలియజేశారు. బీసీలకు 50 శాతం సీట్లకంటే ఎక్కువగా ఇచ్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని తెలిపారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల అభివృద్ధి వైసిపితోనే సాధ్యం అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీలు ఆర్థికంగా ముందుకు పోవడానికి బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు.గతంలో బీసీ లందరికీ చేతి పనిముట్లు ఇచ్చి చేతులు దులుపుకొన్న ఘనత చంద్రబాబుదేనని అన్నారు.చేతివృత్తిదారులకు పనిముట్లు ఇచ్చి వారినీ రాజకీయంగా అణగదొక్కిన వారు ఈరోజు టిడిపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు.యాదవులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికి అత్యధికంగా ఎమ్మెల్యే,ఎంపి సీట్లు కేటాయించిన ఘణత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. యాదవులంతా వైయస్సార్ సిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి,వేయించి అనంతపురం ఎంపీగా శంకర నారాయణ ని, శింగనమల నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి ఎమ్మెల్యేగా వీరాంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియ జేశారు.ఈ ఎన్నికలలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అయితేనే రాష్ట్ర ముందుకు వెళుతుంది ఇలాంటి తరుణంలో ప్రతి ఒక్కరు కూడా వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్ సిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు,యాదవ సంఘం నాయకులు ,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





## ఫోక్సో కేసులో ఒకరికి 10 సంవత్సరాల జైలు శిక్ష .. రూ. 3000/- జరిమానా

**– అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు తీర్పు వెలువరింపు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో మూడున్నరేళ్ల కిందట జరిగిన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో స్థానిక ధర్మబిక్షు కాలనీకి చేందిన షేక్ బాషా ఏ ఆత్మకూరు బాషాకు 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 3,000/- జరిమాన విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి టి. రాజ్యలక్ష్మి తీర్పు వెలువరించారు. 18-09-2020 తేదీన జరిగిన ఈ ఘటనపై అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్లో క్రైం నంబర్ 274/2020 నమోదు చేశారు. అప్పటి అనంతపురం రూరల్ సి.ఐ మురళీధర్ రెడ్డి దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన జడ్జి నిందితుడు షేక్ బాషా ఏ ఆత్మకూరు బాషాకి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 3000/- జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. అంతేకాకుండా... బాధితురాలికి రూ. 2.50 లక్షల పరిహారం అందించేలా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పిపి విద్యాపతి వాదించారు.

అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి, అనంతపురం రూరల్ సి.ఐ రామకృష్ణ రెడ్డి, కోర్టు మానిటరింగ్ సిస్టం సి.ఐ విశ్వనాథ చౌదరి పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ ఎం.శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుళ్లు నాగార్జున, రజాక్, రాంమోహన్ లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. వీరందర్నీ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అభినందించారు.

## చంద్రబాబు, లోకేష్‌లను ఎన్నికల కమిషన్ కట్టడి చేయాలి

**– మాజీ ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై ద్వేషం, అసూయతో అంతమొందించాలని వ్యాఖ్యలు చేస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబు, లోకేష్‌బాబులను ఎన్నికల కమిషన్ కట్టడి చేయాలని మాజీ ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయు డు సీఎం జగన్‌పై నిన్ను చంపితే ఏమవుతుంది అని బరితెగింపు వ్యాఖ్యలు చేస్తూ, కుట్రలు, కుతంత్రాలతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నాడన్నారు. అనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సహకాంతో పరిటాల రవి 753 మందిని హత్యచేశారని, ఇందులో ఎక్కువగా రెడ్లనే హత్య చేశారని గుర్తు చేశారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే హత్యలు, ఫ్యాక్షన్ పెరిగిపోతాయన్నారు.

ఎన్నికల ప్రచారంలో పదే పదే చంద్రబాబు జగన్‌ను ఉద్దేశించి దున్నపోతును రాళ్లతో కొట్టండి,గ్లాస్‌తో పొడవండి... గాల్లో వస్తాడు.. గాల్లోనే పోతాడు అని పదే పదే వ్యాఖ్యలు చేస్తుండం వెనుక భారీ కుట్ర ఉందని అర్థమవుతోందన్నారు. లోకేష్‌బాబు సైకో జగన్‌ను రాళ్లతో కొట్టండి అని, ఎర్రపుస్తకంలో రాస్తుకున్నాని, మా పార్టీ అధికారంలోకి వస్తే మాట వినని అధికారులపై శంకగిరి మాన్యాలకు పటిస్తామని బెదిరింపులకు పాల్పడటం వారి దౌర్జాన్యాని తెలియజేస్తోందన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు హరినాథ్‌రెడ్డి, గోగుల పుల్లయ్య, చంద్రశేఖర్ యాదవ్, సాయికిరణ్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, వడ్డే రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కేతిరెడ్డి బాధితులకోసం కనెక్ట్ విత్ సత్య యాప్

## -సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం మేజర్ న్యూస్..** ఎమ్మెల్యే కేతిరెడ్డి అరాచకాలకు దౌర్జన్యాలకు వారి చేతిలో భూములు పోగొట్టుకున్న బాధితులకు అండగా నిలవడం కోసం కనెక్ట్ విత్ సత్య అనే యాప్ ను ప్రవేశపెడుతున్నట్లు ఉమ్మడి బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గత 25 రోజులుగా తాను ధర్మవరం నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ప్రజలు చెబుతున్న సమస్యలు వింటుంటే మైండ్ బ్లాక్ అవుతుందన్నారు. ప్రధానంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరి పైన కేతిరెడ్డి కచ్చ సాధింపు చర్యలు దిగుతున్నారన్నారు. బిసి అభ్యర్థి అయిన తనను గెలిపించడానికి నియోజకవర్గం అంతా ఏకతాటిపై నిలవడంతో అది ఓర్వలేక తప్పుడు కేసులు బనాయిస్తూ మానసిక చూపు గురి చేస్తున్నారన్నారు. చేనేతలను బీసీలను తనకు అండగా నిలవ నిలవకూడదు అంటూ బెదిరింపులు గురి చేయడం చూస్తుంటే అతని ఓటమిని ముందుగానే అంగీకరించినట్లు అయిందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు డికెటి భూములు కొల్లగొట్టడం వల్ల ఆయనను డీకేటి రెడ్డిగా అభివర్ణిస్తున్నామన్నారు. ఆయన అరాచకాలకు అడ్డుకట్ట వేసి బాధితులుగా అండగా నిలవడం కోసం ప్రత్యేక యాప్పు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కేతిరెడ్డి గాని అతను కానీ ఎవరైనా ఇబ్బంది పెడితే 94 0 8 0 2 9 9 99



నెంబర్ కు వాట్సాప్ ద్వారా కానీ ఎస్ఎంఎస్ ద్వారా కానీ తనకు పంపితే తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొందరు అధికారులు కేతిరెడ్డి తొత్తులుగా మారి అమాయకులపై అక్రమ కేసులు బనాయిఇస్తున్నారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలపొందగానే ప్రజలకు ఎటువంటి కార్యక్రమాలు చేయాలి అనే వాటిపై ముందుగానే సంకల్ప పత్రం ప్రజల ముందు ఉంచుతున్నానన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఆ పనులను నిర్వర్తించడానికి వీలు కలుగుతుందన్నారు. ఎక్కువ బెదిరిస్తే ఎక్కువ పాశ్చాత్తాప పడాల్సి వస్తుందని ఆయన కేతిరెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉభయ జిల్లాల అధ్యక్షులు శేఖర్, సంధి రెడ్డి శ్రీనివాసులు, సాకే ఓబి లేసు, జింక చంద్ర, అంబటి సతీష్, పరిచే సుధాకర్, ఇతరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి ఆశీర్వదించండి

## - మంత్రి ఉషశ్రీ చరణ్

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ మండలం రాంపురం పంచాయతీలోని కొండంపల్లి రాంపురంలో గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శిశు సంక్షేమ శాఖ మంత్రి పెనుగొండ నియోజకవర్గ అభ్యర్థి కె.వి ఉషశ్రీ చరణ్ ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి ఉషశ్రీ ప్రతి ఒక్కరిని మరొక్కసారి జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతూ ఏపీ వైఫ్ అన్ని రాష్ట్రాలు చూస్తున్నాయని నాడు నేడు పథకం ద్వారా పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువుతోపాటు నాణ్యమైన భోజనం మంచి బట్టలు అందిస్తున్నారని సచివాలయ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు రైతులకు గ్రామస్థాయి పాలన అందిస్తున్నారని అలానే కాకుండా అమ్మ ఒడి మహిళలకు ఆసరా చేయూత జగనన్న తోడు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇన్ని సంక్షేమ ఫలాలు ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోతూ మేనిఫెస్టో పెట్టిన పథకాలు 100% శాతం అమలు చేసిన ఘనత మన



ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మంత్రి ఉషశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, సర్పంచ్ నాగమూర్తి, కన్వీనర్ బాబు, మునిమడుగు శ్రీనివాసులు, అంజి నాయక్, పెద్ద ఆంజనేయులు, రాంపురం నారాయణ, చిన్న అంజి, గోవిందప్ప, శ్రీరామ్ రెడ్డి, ఆదినారాయణ, సుబ్బిరెడ్డి, వెంకటరెడ్డి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### ఎస్టీ, ఎస్సీలకు

# అండగా జగన్ మోహన్ రెడ్డి

## - టిటిడి బోర్డు సభ్యులు అశ్వర్థనాయక్



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఎస్టీ, ఎస్సీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా నిలిచారని టిటిడి బోర్డు సభ్యులు అశ్వర్థనాయక్ అన్నారు. సోమవారం నగర పంచాయతీ పరిధిలోని మంగాపురంలో కౌన్సిలర్ భాస్కర్ నాయక్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ టిటిడి బోర్డు సభ్యులుగా గతంలో గిరిజనలు లేరన్నారు. జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో గిరిజనుడైన నాకు అవకాశం కల్పించారన్నారు. ఈ పదవికి దేశంలో ఉన్న కోటీశ్వర్లు పోటీ పడిన తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చారన్నారు. నాఎస్టీ నాఎస్సీ, నాబీసీ, నామైనార్టీ అంటూ జగన్మోహన్ రెడ్డి అందరి సంక్షేమం కోరుకుంటున్నారన్నారు. ప్రతిపక్షపార్టీలు చెప్పుకోడానికి ఏమి లేక కూటమిగా జగన్ మోహన్ రెడ్డి ని ఎదుర్కోడానికి వస్తున్నారన్నారు. ప్రజలు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ని చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎస్టీ తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకరనాయక్, రామచంద్రానాయక్, మురళి మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అవినీతి రహిత

# అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని దుర్గా నగర్ లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు అవినీతి రహితంగా గ్రామస్థాయి నుండి అభివృద్ధి చెందాలంటే ఒక్క జగనన్నతోనే సాధ్యమని వివరించారు. గతంలో ఉన్న ప్రభుత్వం పెత్తందార్ల పాలన ప్రభుత్వంగా కొనసాగుతూ ఉండేదని ఇలాంటి పాలనను గత ఐదు సంవత్సరాల ముందే పారతోలేమని మళ్లీ పెత్తందార్ల పాలన మనకు వద్దంటూ జగనన్నే ముద్దంటూ నాయకులు ఇంటింటికి ముమ్మర ప్రచారం చేపట్టారు. పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్, ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు, ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వం ఇంతకు మునుపు ఇస్తున్న పథకాలన్నీ కొనసాగిస్తూ పథకాలలో కూడా కొన్ని మార్పులతో ఇచ్చే మొత్తాలను అధికం చేయడం జరిగిందని వీటిని గుర్తించుకొని మన భావి తరాల భవిష్యత్తు కోసం జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి డి సి అశోక్, ఎంపీపీ ఎన్ గంగమ్మ వెంకటరత్నం, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ సజ్జరెడ్డి, మండల ఇన్చార్జ్ రాఘవరెడ్డి, ఎంపీటీసీ పూజారి ఈశ్వరయ్య, సత్య సాయి జిల్లా వైయస్సార్సీపి సేవాదళ్ అధ్యక్షుడు ఎన్ వేణుగోపాల్, ఎంపీటీసీలు, వార్డ్ నెంబర్లు, కార్యకర్తలు నాయకులు, సచివాలయ కన్వీనర్లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### రాష్ట్రంలో చంద్రబాబు..

# ధర్మవరంలో సత్యకుమార్ గెలుపు ఖాయం

## -ఇంటింటా ప్రచార కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూషణ్



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశానికి పట్టం కట్టడం ఖాయమని సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ పేర్కొన్నారు. ధర్మవరం ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ కు మద్దతుగా తాడిమర్రి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. ధర్మవరంలో సత్య కుమార్ కమలం గుర్తుకు పార్లమెంట్ అభ్యర్థి బి కే పార్థసారథి సైకిల్ గుర్తుకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు మేనిఫెస్టో వల్ల పేదలకు నిజమైన లబ్ధి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇన్చార్జ్ కోడేకండ్ల రాజేష్, బీసీ సెల్ అధ్యక్షుడు సీనా, యంగమణి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టిడిపిలోకి పలువురు చేరిక

**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం పట్టణంలోని 17వ వార్డు సంజయ్ నగర్ కు చెందిన పలువురు వైసీపీకి గుడ్ బై చెప్పి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అవార్డుకు చెందిన దాదాపు పది కుటుం బాలు టిడిపిలో చేరారు. వీరందరికీ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ



ఇన్చార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో అసెంబ్లీకి కమలం గుర్తుకి, పార్లమెంటుకు సైకిల్ గుర్తుకి ఓటు వేయడమే కాకుండా పలువురతో ఓటు వేయించి విజయానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. 12 రోజులపాటు పట్టణమంతా ప్రచారం నిర్వహించి తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# 50 కుటుంబాలు వైఎస్సార్సిపిలోకి చేరిక

**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలం లోని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి మండలంలోని మొద, శ్రీరంగ రాజుపల్లి, బోరెడ్డిపల్లి, పరిగి ధనాపురం, గ్రామాలలో తెలుగు దేశం కాంగ్రెస్ పార్టీలు వీడి వైసీపీ



పార్టీలోకి చేరిన సుమా రుగా 50కుటుంబాలను చరణ్ రెడ్డి సమక్షంలో సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆకర్షితులై మరోసారి వైసిపి ప్రభుత్వం వస్తేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవిత ప్రభాకర్, ఎంపీటీసీ మారుతి రెడ్డి, వనంపల్లి సర్పంచ్ మంజునాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నరసింహమూర్తి నాయకులు సింగారెడ్డి, పరిగి మండల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి కావాలంటే పరిటాల సునీతమ్మ గెలవాలి..

## -మండల టిడిపి నాయకులు

**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం లో అభివృద్ధి కావాలంటే మన పరిటాల సునీతమ్మ మళ్లీ గెలవాలని రామగిరి మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం రామగిరి మండలంలో భవిష్యత్తుకు గ్యారెంటీ



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామగిరి లోని ప్రతి ఇంటింటికి వెళ్లి టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. రాప్తాడు నియోజకవర్గం లో టిడిపి హయాంలో అభివృద్ధి జరిగిందా లేక వైసిపి హయాంలో అభివృద్ధి జరిగిందా అనే విషయాన్ని ప్రజలందరూ ఒకసారి ఆలోచించుకోవాలని వారు తెలిపారు. ఈసారి అత్యధిక మెజారిటీ మన సునీతమ్మను గెలిపించుకోవాల్సింది వారు తెలిపరు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ యూనిట్ ఇన్చార్జ్ శివకుమార్, ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, గుర్రం శ్రీనివాసులు, నాగేష్ నాయుడు పూజారి అక్కులప్ప బెస్త మనోహర్ క్రాంతి బోయ తిరుపాలప్ప తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డి గ్రామాలలో ప్రచారం..



నల్లమాడ, మేజర్ న్యూస్ :పుట్టపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి వచ్చే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సోమవారం మండలంలోని పులగంపల్లి, ఎర్ర చెరువుపల్లి , వెంకట్రెడ్డి పల్లి, దొన్నికోట, మసకవంక పల్లి, కురుమాల గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రకటించిన హామీలను వివరించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు, పోలవరం ప్రాజెక్టు చేయడం, ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ, పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తి చేయడం, ఇతర హామీలను ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి వివరించారు. ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి, నల్లమాడ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పఠాన్.గౌస్ బాష, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కదిరప్ప, సిపిఐ నాయకులు చంద్ర, గంగాద్రి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంతోష్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, చంద్ర కాంత్ రెడ్డి, శ్రీనివాసులు,మోహన,రెడ్డెప్ప, అగ్రహారం, సురేంద్ర రెడ్డి, రాజా తదితరులు పాల్గొ న్నారు. ప్రచారంలో భాగంగా దొన్నికోటలో యనమల ప్రసాద్ నాయుడు కుటుంబం, సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూధన్ రెడ్డి కండువా వేసి ఆహ్వానించారు.

## బీసీలంతా జగనన్న పక్షమే : ఎమ్మెల్యే దుద్దుకుంట

### - వైసీపీలోకి భారీగా కొనసాగుతున్న వలసలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం దొన్నికోట పంచాయతీ పరిధి లోని సుబ్బరాయుని పల్లి గ్రామానికి చెం దిన టిడిపి నాయకులు వైసీపీ అభ్య ర్థి దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. వైసీపీలో చేరిన వారిలో నరసింహులు, లక్ష్మీనారాయణ, గంగులప్ప, శంకరప్ప, బాలకృష్ణ, శ్రీనివా సులు, సంతోష్, తిరుపాల్, ఓబులేసు, గంగయ్య, ఉత్తమ, గంగన్న, శ్రీనివాసులు, వెంకటేష్, లక్ష్మీదేవి, బి. లక్ష్మీదేవి, శశికళ, సునీతమ్మ, రామలక్ష్మి, వారదమ్మ,శివమ్మ, రమణమ్మ, శివమ్మ, సిద్ధమ్మ, రాజు తది తరులు వైసీపీలో చేరారు. సందర్భంగా శ్రీధర్ రెడ్డి వారి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పుట్టపర్తి నియోజక వర్గం అభివృద్ధి మీ బిడ్డ శ్రీధర్ రెడ్డితోనే సాధ్యమన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి నియో జకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా అబద్ధాలు ప్రచారం చేస్తూ పబ్బం గడిపినట్లు విమర్శించారు. ఒక్క శాశ్వతమైన పని చేయ కుండా నియోజకవర్గ అభివృద్ధిని కుంటు పడేసిన చరిత్ర పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. కానీ మీ బిడ్డ శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో జగనన్న ఆశీస్సులతో సత్య సాయి జిల్లా సాధిం చుకుందాం మూడు జాతీయ రహదారులు సాధించుకున్నా మని తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే పేద ప్రజలు సంతోషంగా ఉంటారు. ప్రతి ఒక్కరూ పార్టీ విజయం కోసం కష్ట పడి పని చేయాలి అని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తి నిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

## చంద్రబాబుకి ముస్లిం మైనార్టీల తరపున ధన్యవాదాలు

కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణంలో ఇటీవల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ముస్లింల ఇఫ్తార్ విందులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొ న్నారు. ఆ సమయంలో ముస్లిం సోదరులు హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం లకు ప్రభుత్వ పరంగా సబ్సిడీ ఇవ్వాలని కోరడం జరిగింది. అలాగే ఈ నెల 28 న నెల్లూరులో ముస్లిం మైనార్టీ సోదరుల ఆత్మీయ సదస్సులో హజ్ కి వెళ్లే ముస్లిం సోదరులకు టిడిపి ప్రభుత్వం రాగానే ప్రభుత్వ పరంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయలు



ఇచ్చి ఆదుకుంటామని చంద్ర బాబు ప్రకటన చేశారని, రాష్ట్ర తెలు గుదేశం పార్టీ మైనార్టీ నాయకురాలు పర్వీన్ బాను తెలిపారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేసేది ఒక్క తెలుగుదేశం పార్టీ నేని ఆ విషయం మరోసారి చంద్రబాబు ఇచ్చిన హామీ లో పేర్కొనడం అభినందనీయ మని తెలిపారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ తరఫున టిడిపి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పర్వీన్ భాను పేర్కొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి 100 కుటుంబాలు చేరిక

### - ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండలం కమ్మవారి పల్లి, యన మల వారి పల్లి,పత్రా వాండ్లపల్లి,పులిమి వాండ్లపల్లి, రాట్నాల పల్లి గ్రామాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు సోమవారం కదిరి పట్టణంలోని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారిలో దామోదర్ రెడ్డి, నరేంద్ర రావు, మల్లికార్జున రెడ్డి, అశోక్ రెడ్డి, మహేష్ రెడ్డి, కాంత రావు, కృష్ణ రావు, రవి, అంజి నేయులు, అనిత, సబ్బోజిరావు,రెడ్డప్ప రావు, బాబురావు, రాంజీరావు, రాంచంద్ర రావు, మల్లికార్జున, మస్తానప్ప,హరీష్, గంగరాజు, హనుమంతురావు, కుమార్, జి.గోవర్ధన్, నిల, అదెప్ప, అనిల్, రవీంద్ర, మల్లికార్జున, హరీష్,చంద్ర, రాట్నాల పల్లి వెంకట, రామ్మో హన్, అశోక్, కార్తీక్, మస్తానప్ప, తదితరులకు తదితరులు ఉన్నారు. వారందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట పార్టీ కండువాలు ఆహ్వానిం చారు. తామంతా వచ్చే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట గెలుపు కోసం



పనిచేస్తామని ఆయనను ఎమ్మెల్యే చేయడమే తమ లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కందికుంట ఎమ్మెల్యే అయితేనే కదిరి అభివృద్ధి సాధ్యమని పార్టీలకు చేరిన వారు పేర్కొ న్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, మండల నాయకులు శివారెడ్డి, మహబూబ్ సాబ్, అంజినప్ప,మందేం రాజా, గుత్తా ప్రసాద్,శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## జననేత జగనన్నను ఆదరించండి

### - ఉబిచెర్ల పంచాయతీలో ఎన్నికల ప్రచారం - బసిరెడ్డి అనితమ్మ కు ఇంటింటా అపూర్వ స్వాగతం
### - ప్రచారంలో పాల్గొన్న పూల, బత్తల - ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల పంచాయతీలో జట్పిటీసీ బసి రెడ్డి అనితా విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గొర్ల వాండ్ల పల్లి, గోరంట్ల పల్లి, నడిమి పల్లి, సుబ్బ రాయునిపల్లి, దిగువపల్లిలో కదిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కర పత్రాలు పంచుతూ ఓటు అభ్యర్థించారు.ఆ గ్రామంలో ఏ సమస్య వచ్చినా అండగా నిల బడే బసిరెడ్డి అనిత మ్మ ఇంటింటా కలయ తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థన చేస్తూ ఆ గ్రామ ప్రజలు ఆనందంతో అపూర్వ స్వాగతం పలికారు. ప్రతీ ఇంటా కుంకుమ, పసుపు ఇస్తూ అని తమ్మ ను ఆదరించారు. బసిరెడ్డి దంప తులు ప్రచారం కొనసాగిస్తూ పండుగ వాతావరణం నెలకొంది. ప్రచార కార్యక్రమం గోరంట్ల వారి పల్లెకు చేరు కోగానే ఎన్నికల ఇంచార్జి లు పూల శ్రీనివాస్ రెడ్డి, బత్తల వెంకట రమణముఖ్య అతిథిగా విచ్చేశారు. మండల నాయ కులు, ప్రజా ప్రతినిధులు వారికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటా కర పత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరా రు. అసెంబ్లీ ఇన్చార్జ్ పూల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట నెరవేర్చే ఘనత ముఖ్యమంత్రి దానిని చేయగలము తన దానిని మాత్రమే చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. చంద్రబాబు కు పదవీ మీద అక్కసుతో ఏమి చెయ్యలో తెలియక ఆపద్దపు మేనిఫెస్టో తో మి ముందుకు వస్తు న్నాడని. చంద్రబాబు మాటలతో మి ముం దుకు వచ్చే బాబు కు బుద్ధి వచ్చేలా ఓటు రూపంలో బుద్ధి చెప్పా లని కోరారు. బత్తల వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందించారని, పెద ప్రజలకు అండగా నవ రత్నాలను



నియమించి అర్హులైన ప్రతి ఒక్కరికి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వారికి అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా సమన్యాయ పాలన అందాలన్న మల్లి జగనన్న ను ముఖ్యమంత్రి చేసుకోవా లన్నారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి కి తోడుగా నిలవాలని తెలిపారు. రాష్ట్ర పాల ఎకీల డైరెక్టర్ దశరథ రామ య్య నాయుడు, జే.సిఎస్ కన్వీనర్ సమీవుల్లా, ఎంపీటీసీ లు భాస్కర్ రెడ్డి, సమియా రఫీ, రమణా రెడ్డి, లక్ష్మి రామంజి, సర్పంచులు బికారి సాబ్, వైస్ సర్పంచ్ మదు సుధన్, హైటెక్ రమణ, అలీ, యూసుఫ్, రమణా రెడ్డి, మైనార్టీ నాయ కులు నజీర్, కరీం, స్కూల్ కమిటీ చైర్మన్ హరి, శేఖర్ రెడ్డి, ముక్కు రామాంజి, పోలీస్ చిన్నరెడ్డి. అల్లుగుండు హరి, సీనియర్ నాయకులు కల్లిపల్లి శ్రీనివాసు లు, బావా ఖాన్,అల్లం శివారెడ్డి, నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రమణా రెడ్డి, మహబూబ్ బాషా, కేశవరెడ్డి, చాంద్ భాష, పక్రద్దీన్, మోహన్ రెడ్డి.సుధాకర్ రెడ్డి, ఇమామ్ కాసిం, కార్యకర్తలు అభిమా నులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసమే సూపర్ సిక్స్ హామీలు

### - 34 వార్డులో కందికుంట యశోద దేవి ఇంటింటా ప్రచారం

కదిరి, మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్రంలోని అభ్యున్నతి కోసమే సూపర్ సిక్స్ హామీల్లో వారికి పెద్దపీట వేయడం జరిగిందని టిడిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోద దేవి పేర్కొ న్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 34 వార్డులో కందికుంట యశోదా దేవి ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు కందికుంట యశోద దేవికి హారతుల పట్టి స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ హామీలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా కం దికుంట వెంకటప్రసాద్ ను అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ఓటర్లని అభ్యర్థిం చారు. తెలుగుదేశం పార్టీ అధికారులకు రాగానే మహిళల కోసం ఆడబిడ్డ నిధి కింద ప్రతినెల 1500 లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ పాస్ అయిన బాలికలకు ఉన్నత



విద్య కోసం ప్రభుత్వం బ్యాంకు రుణాలను ఇవ్వనున్నట్లు తెలియ జేశారు. అలాగే రైతులకు, యువతకు, నిరుద్యో గులకు సైతం హామీలు ఇవ్వడం జరిగిందని అధికా రంలోకి రాగానే అమలు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి జనసేన మహిళా నాయకురాలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరా విజయం సాధించాలని పాదయాత్ర

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి వీరాంజనేయులు విజయం సాధించాలని అమ్మవారికి మొక్కు చెల్లించుకునేందుకు చెదుళ్ల గ్రామంనకు చెందిన దళితులు శేషు, గోపాల్, నాగలింగ, నారాయణస్వామి, ఎర్రి నాగప్ప, అంజి, రామాంజి, గోవర్ధన్ ,కుమార్, అందరూ కలిసి వారి గ్రామము నుండి నసనకోట ముత్యాలమ్మ గుడికి పాదయాత్రతో కలిసి వెళ్లారు.



# కేతిరెడ్డి..బీసీల జోలికి వస్తే ఖబడ్దార్..

- నాతో పెట్టుకుంటే జీవితాంతం బాధపడక తప్పదు -జగన్ ఓ నరరూప రాక్షసి
- ధర్మవరం బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం మేజర్ న్యూస్ :** కేతిరెడ్డి.... బీసీలను పట్టుకొని వీరెంత అంటావా బీసీల తడాఖా ఏమిటో మే 13వ తేదీన చేసి చూపిస్తాం అంటూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పై బిజెపి అభ్యర్థి సత్తి కుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపం నందు బిసి మరియు చేనేతల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సత్తి కుమార్ యాదవ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకరరావును పాల్గొన్నారు. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీకి చెందిన పలువురు ప్రధాన బీసీ వర్గానికి చెందిన నాయకులు బిజెపిలో చేరుతుంటే అది ఓర్వలేక చేరిన వారిని బెదిరింపులకు గురి చేయడంతో పాటు బీసీలపై తీవ్ర విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కేతిరెడ్డి పై ఆగ్ర వ్యక్తం చేశారు. బిడ్డ మీ పెత్తనం ఇంకెంతకాలమో సాగదు మీ గుర్రాల కోటను కూల్చే రోజులు దగ్గరపడ్డాయి అంటూ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. తాను ధర్మవరం వచ్చినప్పుడు ఆఫ్ట్రాల్ బీసీ అంటివి నా ఆదరణను చూసి ఓర్చుకోలేక పరిటాల శ్రీరామ్ పూర్తి సహకారం అందించడంతోనే తమ పని కతమైందంటూ మదన పడుతున్నావు వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు నిన్ను ఘోరంగా ఓడించడానికి సన్నద్ధమవుతున్నారని విషయాన్ని గ్రహించుకోవడం నీ పతనానికి నాంది అన్నారు. మీ అవినీతి దౌర్జన్యాలు భూ దందాలు సెటిల్మెంట్లుతోనే నీ ఐదేళ్ల పాలన సాగిందని ఇక సాగనిచ్చే ప్రసక్తి ఉండదన్నారు. చేనేత పరిశ్రమ జోలికి వస్తే నేనేంటో రుచి చూపిస్తానన్నారు. వాళ్ల వ్యాపారమేదో వాళ్లని చేసుకోనివ్వడమే తమ ప్రథమ దయమన్నారు. ఇక్కడ ఎందరో పేదోళ్లు ఉన్నారు వాళ్ళందరికీ ఉచిత ఇసుక అందించడమే కాకుండా కంకర మట్టి ఎవరైనా సరే ధర్మవరం ప్రజలకి అందజేయాలి లేదంటే నీ కంకర మిషన్ తో పాటు నీ వ్యాపారం నామరూపాలు లేకుండా చేస్తానని ఆయన హెచ్చరించారు. నాతో పెట్టుకుంటే అతనితో ఎందుకు పెట్టుకున్నాను అంటూ జీవితాంతం బాధపడే రోజు వస్తుందన్నారు. రాష్ట్రంలో కూడా జగన్ ఓ నరరూప రాక్షసుడిగా మారారు అన్నారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత నాలుగున్నర సంవత్సరం పాటు కోట దాటి బయటకు రాలేదని ఆ తర్వాత వచ్చిన పరదాల మాటున రెండు వేల మంది పైగా పోలీసులను చుట్టూ పెట్టుకుని తిరుగుతున్నాడు అంటే అతని పాలనపై విసుగెత్తిన జనం ఎక్కడ తిరగబడతారు అన్న భయంతోనే పరదాల మాటున పర్యటనలు సాగాయి అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చారి చెప్పిన వ్యక్తి అన్నారు. అతను చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలే దేశాన్ని రచిస్తున్నాయని అయితే ఇక్కడ జగన్ మాత్రం పథకాలు కేంద్రాన్ని తీసుకొని తామే ఇచ్చినట్లు ఫోజులు కొట్టడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. జగన్ ను వచ్చే ఎన్నికల్లో శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపాలని ఆయన పిలుపునిచ్చారు. కేతిరెడ్డి నన్ను కె లికాడు. జూన్ 4 తర్వాత కేతిరెడ్డి చేసిన అవినీతి అక్రమాలు రూపంలో జైలుకెళ్లడం తధ్యమన్నారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు మాట్లాడుతూ బీసీ సోదరులంతా ఐక్యతగా ఉండి కళ్ళు తెరవకపోతే అంధకారం లోకి వెళ్ళడం సత్యమన్నారు. సరైన సమయంలో సరైన తీర్పునిచ్చి ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి అటు కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. సత్తి కుమార్ యాదవ్ మాటలు మనిషి కాదని చేతల మనిషి అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు అంచలంచెలగా ఎదిగి ఎందరితో సత్సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తి నీ గెలిపిస్తే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి పథవైపు నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో బిసి నాయకులు జయశ్రీ గిర్రాజు రవి, బోయ రవి, సాకే ఓబులేసు, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ మున్సిపల్ చైర్మన్ బీరె గోపాల్, చందా రాఘవ, పరిచే సుధాకర్ జింక చంద్ర తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# హిందూపురం పార్లమెంట్‌కు 13 మంది అభ్యర్థులు..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** హిందూపురం పార్లమెంట్ అభ్యర్థులుగా 13 మంది బరిలో ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం హిందూపురం పార్లమెంట్ అభ్యర్థులుగా బరిలో ఉన్న వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో వారి ఏజెంట్లతో గుర్తులకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని,15 మంది అభ్యర్థులు బరిలో ఉండగా ఈరోజు ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు.పోటీలో ఉన్న ప్రతి ఒక్క అభ్యర్థి కచ్చితంగా గుర్తింపు కార్డు ధరించి ఉండవలెనని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ కన్ఫరెన్స్ హాలు నందు మే 1వ తేదీ,6,10 తేదీలలో ఎన్నికల సమయంలో మీరు ఖర్చుపెట్టి ప్రతి అంశంపై రికార్డులు ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ఆధ్వర్యంలో పరిశీలించుకోవాలని తెలిపారు. ఈ సమయంలో రికార్డులతో మీ ఏజెంట్లను కూడా పంపు వచ్చునన్నారు. త్వరలో జనరల్ అబ్జర్వర్ మీతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆ సమావేశంలో కచ్చితంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు, ఇండిపెండెంట్ అభ్యర్థులకు భారత ఎన్నికల సంఘం ఆమోదించిన గుర్తులు మాత్రమే మీకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

# అసెంబ్లీలో నోరు మెదపని అనంత

- డంపింగ్ యార్డ్ తరలింపు మా లక్ష్యం..
- సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థి సీ జాఫర్..



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గత ఐదు సంవత్సరాలుగా ప్రజల సమస్యల పట్ల ఏరోజు అసెంబ్లీలో నోరు మెదపని వ్యక్తి వైకాపా అనంత అర్బన్ అభ్యర్థి అనంత వెంకట్రామిరెడ్డి అని ఇండియా కూటమి సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థి సీ జాఫర్ పేర్కొన్నారు. సోమవారం ఇండియా కూటమి ఆధ్వర్యంలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమా నగర్, తదితర ప్రాంతాల్లో జోరుగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థి సి. జాఫర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను తీర్చడానికి అసెంబ్లీలో అనంత వెంకట్రామిరెడ్డి చర్చించిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి అయిన వి. మల్లికార్జున గుర్తుకు ఓటు వేసి బలపరచాలన్నారు. సిపిఐ అధికారంలోకి వస్తే డబ్బింగ్ యాడ్ ను ముద్దుల పురం వద్ద ఉన్న 18 ఎకరాల స్థలంలో మార్చడమే మా లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ సిపిఐ ఇండియా కూటమి అభ్యర్థులను అమూల్యమైన ఓటు ద్వారా గెలిపించాలని కోరారు. సీపీఐ జిల్లా సవాయకారదర్శి పి. నారాయణస్వామి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జే. రాజా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సీపీఐ నగర్ కార్యదర్శి శ్రీరాములు, బి.కేశవరెడ్డి, సి.లింగమయ్య, పి. రామకృష్ణ, సీపీఐ నగర సహాయ కార్యదర్శి బి.రమణ జి.సంతోష్ ఏఐ వైఎఫ్ జిల్లా కార్యదర్శి,ఎస్. రాజేష్ ఏ ఐ టి యూ సి జిల్లా అధ్యక్షుడు,నాగరాజు.. సీపీఐ నగర సహాయ కార్యదర్శి అల్లి పీర నగర కార్యవర్గ సభ్యులు ఎలుట్ల నారాయణ స్వామి, రజాక్,చందు బాషా, గాధి లింగంప్పా వి.కె.కృష్ణుడు, సుందర్ రాజు,మున్నా, రాజు కాంగ్రెస్ నాయకులు హేమలత, పృథ్వీ ఏఐవైఎఫ్,ఏ.ఐఎస్ఎఫ్. సీపీఐ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంరక్షకులే.. భక్షకులయ్యారు..!

- బినామీ పేరుతో కొనుగోలుపై ధ్వజం
- కోట మసీదు భూమి విక్రయంపై ముస్లిం మైనార్టీల ఫైర్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి,పట్టణంలోని కోట మసీదుకు చెందిన భూమిని సంరక్షించాల్సిన వారే భక్షకులయ్యారని ముస్లిం మైనర్జీలు ఫైరయ్యారు. గుంతకల్లు నియోజక వర్గంలోని ముఖ్య ప్రజాప్రతినిధి సోదరుని కుమారుడు బినామీ పేరుతో కొనుగోలు చేసింది ప్రజలందరికీ తెలుసని ముస్లిం మైనార్టీలు ధ్వజమెత్తారు. పామిడి పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముస్లిం మైనార్టీలు మాట్లాడారు. గతంలో కోట మసీదు ముతవల్లి బీకే మెహమ్మద్ రహీం మసీదుకు చెందిన సర్వేనెంబర్ 794లో 96 సెంట్లు, 789లో 39సెంట్లు మొత్తం 1.35ఎకరాల భూమిని దాదాపు రూ.2.02కోట్లకు విక్రయించడం జరిగిందన్నారు. ఆ భూమిని బినామీ పేరుతో ఓ ప్రజాప్రతినిధి సోదరుని కుమా రుడు కొనుగోలు చేసిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. తర్వాత ఆ భూమిని ఆ ప్రజాప్రతిని బంధువు దాదాపు రూ.30 లక్షలకు పైగా లాభంతో చేతులు మార్చారన్నారు. ఈ వివాదం పై గతంలో ముస్లిం మైనార్టీల మధ్య రెండు, మూడు సార్లు వాగ్వివాదాలు జరిగాయన్నారు. వైసీపీ నేతల ప్రమేయంతోనే ఈ తంతు జరి గిందన్నారు. ప్రస్తుతం కొందరు పదవుల కోసం వైసీపీలోకి చేరుతున్నారని, మరి కొందరు తమ పదవులను కాపాడుకునేందుకు వైసీపీ తీర్థం పుచ్చుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్బాషా, ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, పట్టణ అధ్యక్షుడు కొట్టం మాలిక్ బాషా, నాయకులు షేక్షావలి, ఉస్సేన్పీరా, డ్రైవర్ మాబు, బాబా తదితరులు పాల్గొన్నారు.




# టైలర్స్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీలో సోమవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగావైసిపి పాలనలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు వివరించారు. సంక్షేమ పాలన కోసం రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైసిపి పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :
నగరంలోని లెక్చరర్ కాలనీ ప్రాంతంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కోమల నాగవేణి తెలిపారు. మార్కెట్ యార్డ్ సబ్ స్టేషన్ నందు 33 కెవి లైన్ మెయింటెనెన్స్ ఉన్నందువలన ఉదయం 08.30 నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు లెక్చరర్ కాలనీ ప్రాంతం నందు విద్యుత్ అంతరాయము కలదు కావున ప్రజలు సహకరించగలరు.

# నేసే పేటలో బీజేపీ అభ్యర్థి ప్రచారం

**-బ్రహ్మరథం పట్టిన వార్డు ప్రజలు**
**-పూల పై నడిపించిన అభిమానులు**



**ధర్మవరం మేజర్ న్యూస్..** ధర్మవరం పట్టణంలో అత్యంత ప్రాధాన్యత గల నేసే పేటలో బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ కు అడుగడుగున వార్డు ప్రజలు నీరాజనాలు పలికారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కే పి టి సి స్ట్రీట్, పుట్లమ్మ గుడి నేసే పేట తదితర ప్రాంతాలలో అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. చేనేతలంతా ఏకం కావడంతో ఆయన విజయం ఖాయమైందన్న ఆనందంతో చేనేత వ్యాపారుల సైతం ధైర్యంగా ముందుకు వచ్చి అభ్యర్థితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. మహిళల సైతం ముందుకు వచ్చి హారతులతో స్వాగతం పలకగా అభిమానులు భారీ గజమాలతో ఆయా కాలనీ లోకి ఆహ్వానించారు. వార్డులో ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో అభ్యర్థి ఆనందానికి అవధులు లేవు. మీరు చూపుతున్న అభిమానానికి భవిష్యత్తులో మీకు పాలకులుగా కాదు సేవకులుగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. అనంతరం నేసే పేటకు చెందిన పలువురు సత్య కుమార్ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, బిజెపి నాయకులు గిర్రాజు నగేష్, పరిచే సుధాకర్, ఆనంద్, కొత్తపేట రవి, కరెంటు ఆది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపట్టాలు మంజూరు చేయండి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి అధ్యక్షతన పెనుగొండ రెవిన్యూ డివిజన్ అధికారికి సోమందపల్లి మండలం సర్వే నెంబర్ 700 లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలు కలసి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి మాట్లాడుతూ గత మూడు నెలల నుండి సోమందపల్లి సర్వేనెంబర్ 700 దాదాపు 150 కుటుంబాలు గుడిసెలు వేసుకుని అక్కడే ఉంటా వార్పు చేసుకుని తింటూ చీకటిలో మట్టి దీపాలు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారు ఇల్లు లేని నిరుపేదలంతా గత 2010 నుండి సంబంధిత అధికారులకు ఎన్నో అర్జీలు పెట్టుకున్న ఫలితం లేకుండా పోతున్నది ఇప్పటికైనా సంబంధిత సబ్ కలెక్టర్ వారు ఇల్లు లేని నిరుపేదలకు వారు గుడిసెలు వేసుకున్న సర్వే నెంబర్ 700 లోనే పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇళ్లస్థలాల భూసాధన కమిటీ అధ్యక్షురాలు నూర్జహాన్, ఉపాధ్యక్షురాలు భారతి వెంకట లక్ష్మమ్మ, అంజనమ్మ, అయిషా, యశోదమ్మ, ఎం అంజనమ్మ, రజియా, సుబ్బమ్మ, నూరి ఖాన్, శాదాబి, చౌడమ్మ, సునీత, అలివేలమ్మ, దుర్గాదేవి, వరలక్ష్మి, ఓబులేసు, జగదీష్, ఆంజనేయులు, రాజేశ్వరి, అమానుల్లా తదితర ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు సంక్షేమ పథకాల్లో పెద్దపీట

**- నా స్వచ్ఛంద సంస్థ ద్వారా కూడా ఆదుకుంటా**
**- సత్యకుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్..** రాష్ట్రంలో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో తొలి ప్రాధాన్యం కల్పించి వారిని అన్ని విధాల ఆదుకుంటామని ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక సీ ఎన్ బీ గార్డెన్స్ లో సోమవారం జరిగిన విభిన్న ప్రతిభావంతుల ఆత్మీయ సమావేశానికి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం దివ్యాంగులకు ఒక పథకం కూడా అందకుండా చేస్తోందన్నారు . మానసిక వైకల్యం పొందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటమే దీనికి కారణమని ఆయన దివ్యాంగులకు మంచి చేయరు చేసేవారిని చేయకుండా అడ్డుపడుతున్నారని చెప్పారు. దివ్యాంగుల్లో ఎక్కువ మంది రెక్కాడితే కానీ డొక్కాడని చిన్న చిన్న కుటుంబాల వారు ఉన్నారని, వారికు పథకాలతో పాటు ఇళ్ళు కూడా ఇవ్వలేదన్నారు. సాధారణ వ్యక్తులు కళ్లతో చూడగలిగితే దివ్యాంగులు మనసుతో చూడగలుగుతారని. తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత విద్య, ఉపాధి, నైపుణ్య శిక్షణ ఇచ్చేవిధంగా విభిన్న ప్రతిభావంతుల భవిష్యత్తుకు తోడుగా ఉంటానుని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చూస్తానని, వీటి అమలులో ఎక్కడా ఒక్క రూపాయి కూడా అవినీతి జరుగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. తన స్వచ్ఛంద సంస్థ ద్వారా డిసెంబర్ 3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం రోజున ప్రతి ఏటా 10 మంది దివ్యాంగులకు ఉచితంగా ఆటోలు అందిస్తానన్నారు. ధర్మవరంలో మార్పు తెచ్చేందుకు, ఇక్కడి ప్రజలకు సేవ చేసేందుకు తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

# మేడే ను జయప్రదం చేయండి

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలో సీఐటీయూ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ 1886 సంవత్సరం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం ఎనిమిది గంటల పని దినం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి 8 గంటల పని దినం సాధించు కునే రోజే మే డే138 సంవత్సరాలుగా సాధించుకున్న కార్మికుల హక్కులు కాలరాసే విధంగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం చట్టాలు తీసుకొస్తున్నాడు. అనేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంలో మోడీ ప్రభుత్వం ఉంది. కార్మికులు హక్కులు కాపాడుకునేందుకు కార్మికులు ఐక్యంగా పోరాటాలు ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు మే డే ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బాబావలి, తిప్పన్నా, మహబూబ్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తమ్ముళ్లు ముమ్మర ప్రచారం



**ధర్మవరం మేజర్ న్యూస్.** ఎన్డీఏ అభ్యర్థి శ్రీ సత్య కుమార్ యాదవ్ గెలుపు కోసం మండల తెలుగు తమ్ముళ్లు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని సీసీ కొత్తకోట నిమ్మలకుంట పత్తే కొట్టాల గ్రామాలలో పర్యట అందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎన్ డి అభ్యర్థి సత్యకుమార్ కమలం గుర్తుకు మరియు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారధి సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించడం జరిగింది ప్రతి ఇంటికి తో పాటు సూపర్ సిక్స్ కేలండర్లు అందజేయడం జరిగిందని మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు మాజీ ఎంపీపీ మద్దిలేటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ చౌదరి భాస్కర్ చౌదరి రాంపురం శ్రీనివాసులుజంగం నరసింహులునిమ్మలకుంట కొల్లాయప్ప పోతుల నాగేపల్లి ఆదినారాయణ సీసీ కొత్తకోట ఆదిరెడ్డి మోహన్ రెడ్డి నరసింహులు నిమ్మలకుంట రమణప్ప మురళి శ్రీనివాసులు చంద్రశేఖర్ ధన శేఖర్ పవన్ కుమార్ నరసింహులు గోపాల్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప తాండ గ్రామంలో సోమవారం సేవలాల్ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బెలుగుప్ప శివాలయం నుండి తాండ మహిళలు పూజలు నిర్వహించి 108కలశాలతో తాండవరకూ ఊరేగింపుగా డప్పులతో మేళ తాళాలతో నిర్వహించారు. మూడు సంవత్సరాలకు ఒకసారి ఘనంగా నిర్వహిస్తున్నామని అలాగే రేపు మారెమ్మ పరుస జరుగుతుందని తాండ గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమాలు సర్పంచ్ సాలిబాయి, లక్ష్మ నాయక్, సుంక నాయక్, తిప్పు నాయక్, శీనా నాయక్ నేనావత్ సీనా నాయక్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# జాబ్ క్యాలెండర్ ఏది జగన్ మావయ్య

**-2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైంది**
**-పిడిఎస్‌యు మల్లెల ప్రసాద్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** జగన్ మామయ్య జాబ్ కాలండర్ ఏది మామయ్య అంటూ విద్యార్థులు అడుగుతున్నారని, సంక్రాంతి వచ్చినప్పుడల్లా సీఎం జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారని, ఐదు సంక్రాంతులొచ్చాయి. అయిన జాబ్ క్యాలెండర్ మాత్రం రాలేదని మల్లెల ప్రసాద్ వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ అన్న వస్తున్నాడు. మంచి రోజులు వస్తున్నాయని చెప్పమని చెప్పండి అని చెప్పి గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి రాగానే ప్రతి సంవత్సరం ఉద్యోగ ప్రకటనలో భాగంగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పడం జరిగింది. పైగా సచివాలయం ఉద్యోగాలు పోలీస్ శాఖ ఉద్యోగాలు తప్ప ఇతర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయలేదు అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తాను చెప్పి ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ 25,వేల మెగా డీఎస్సీ పోస్టులు ఖాళీగా ఉంటే అందులో 6,100 పోస్టులు భర్తీ సిగ్గుచేటు అన్నారు. జాబ్ క్యాలెండర్ కోసం ఎదురుచూసిన నిరుద్యోగులకు నిరాసే మిగిలింది. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మారకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. అదేవిధంగా రాష్ట్రంలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమీపిస్తున్న వేళ నిరుద్యోగులను మభ్య పెట్టడానికి కేవలం 6,100 టీచర్ పోస్టుల భర్తీకు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించడం దారుణం అదేవిధంగా 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం మర్చిపోయింది ఎన్నికల సమీపిస్తున్న వేల కొన్ని పోస్టులతో ప్రకటన విడుదల చేయడం దారుణమన్నారు. ఎన్నికల ముందు సీఎం జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పారని అన్నారు. నాలుగున్నరేళ్ల తరువాత 6,100 పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేసిందని తెలిపారు. ఎన్నికలు వేళ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి మెగా డీఎస్సీ అని ప్రకటించుకోవడం సిగ్గుచేటు అన్నారు రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగులు వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ వంశీ, సూరి, సుమంత్, చిన్న, భరణి తదితరులు పాల్గొన్నారు.

## మే 2న హజ్ యాత్రికులకు వాక్సినేషన్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న హజ్ యాత్రికులకు మే 2 తేదీన ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హజ్ కమిటీ కన్వీనర్ ముస్తాక్ అహ్మద్ తెలిపారు. అనంతపురం జిల్లాలోని ముస్లింలకు తెలియజేయడం ఏమనగా 2024 సంవత్సరంలో పవిత్ర హజ్ యాత్ర కు సంబంధించి బయలు దేరుతున్న హజ్ యాత్రికులకు మే 2న గురువారం ఉదయం 8 .30 అనంతపు రం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియం లో వ్యాక్సినేషన్ కార్యక్రమం జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కావున హజ్ యాత్రికులు కచ్చితంగా ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యా క్సినేషన్ వేయించుకోవాలని అనంతపురం జిల్లా హజ్ కమిటీ కన్వీనర్ మౌలానా ముస్తాఖ్ అహ్మద్ బఖావి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మరింత సమాచారం కోసం మీరు 9440017720 నంబర్‌కు ఫోన్ కాల్ చేసి తగిన సమాచారాన్ని పొందవచ్చునన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని విజయనగర కాలనీలో అక్బర్(59) అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అతను గత రెండు రోజుల క్రితమే ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు పోలీసులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతను అప్పుల బాధ తాలలేక ఉరేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధురాలిని ఢీకొన్న ద్విచక్ర వాహనం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని నడిమి వంక వద్ద వృద్ధురాలిని ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో నగరానికి చెందిన అమీనా అనే వృద్ధురాలికి గాయాలు కాగా ఆమెను అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని పరీక్షించిన వైద్యులు వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి కూలీ కుటుంబాన్ని ఆదుకోండి

### - వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం కడదరకుంట గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన బెల్డోన ఓబుళపతి అనే కూలీ ఉపాధి పనులకు వెళ్లి అస్వస్థకు గురై మృతి చెందాడని, ఇతని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశారు. సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓబుళపతి ఉపాధి హామీ పథకం పనికి పోయి ఎండలు ఎక్కువగా ఉండడంతో అక్కడి నుండి ఇంటికి తిరిగి వచ్చిన వెంటనే వాంతులు వీరేచనలతో నానా ఇబ్బందులు పడుతుంటే అది గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే కూడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందని అక్కడ చికిత్స పొందుతూ ఆ ఉపాధి హామీ కూలి మరణించడం జరిగిందని , ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా పిల్లల సంరక్షణ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని తక్షణ సాయం కింద ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలలను అందజేయాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు చోళసముద్రం శ్రీరాములు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ నాగిరెడ్డి ఆకస్మిక మరణం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డిపో నందు డ్రైవర్ గా పనిచే యుచున్న కె.సి. నాగి రెడ్డి ( 47) సోమ వారం స్వగ్రామంలో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా డయా బెటిక్ తో బాధప డుతూ ఈ మధ్యనే ఆర్.డి.టి హాస్పిటల్, బత్తలపల్లిలో కాలు తొలగించుకున్నాడు. ఇతనిది కడప జిల్లా చక్రాయపేట మం డలము కొప్పుల వాండల పల్లి. మృతు డికి భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. సంస్థలో 2007 లో డ్రైవర్ గా ధర్మవరం డిపో నందు చేరి, కళ్యాణ దుర్గం, పులివెందుల డిపో లలో పనిచేశాడు. 2015 లో కదిరి డిపోకు వచ్చాడు.



నాగిరెడ్డి పార్థివదేవం ను సందర్శించి దహన క్రియల ఖర్చు రూ.15000 వేలు మృతుడి భార్యకి ఆర్టీసీ అధికారులు అందజేసి, నివాళులు అర్పించారు. తోటి ఉద్యోగి మరణం భాద కరమని,అతని ఆత్మకు శాంతి చేకూరాలని అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్, హరిత, అసోషియేషన్ నాయకులు బైరిశెట్టి, ఎన్.వి.రమణ, ప్రభాకర్ రెడ్డి, ఎల్.ఆర్.జి.రెడ్డి, ప్రతాప్ రెడ్డి, హను మంత రెడ్డి, నారా యణ రెడ్డి,శంకరప్ప లు నివాళులు అర్పించారు.

## డాక్టర్ సిజి.పద్మావతి సేవలు మరువలేనివి..

- కంటి వైద్య విభాగం లో ఎనలేని సేవలు చేసిన డాక్టర్ పద్మావతి
- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు
- ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కంటి వైద్య విభాగం ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ సి.జి.పద్మావతి పదవీ విరమణ సందర్భంగా వైద్య కళాశాలలోని సుశ్రుతహాల్లో పదవీ విరమణ మహెూత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం అనంతపురం శాఖ అధ్యక్షులు ఆచార్య డాక్టర్ రామస్వామి నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ డాక్టర్ పద్మావతి గారి సేవలు స్ఫూర్తిదాయకమని, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కంటి వైద్య విభాగం అభివృద్ధిలో తన పాత్ర అనంతమైనదని తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెం డెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నీతి,నిజాయితీ తో ,క్రమశిక్షణతో వృత్తి ధర్మాన్ని త్రికరణ శుద్ధిగా నిర్వహించిన అతి కొద్ది మందిలో అగ్రగణ్యులు డాక్టర్ సి జి పద్మావతిని, అనేక కంటి శస్త్ర చికిత్సలను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనంతపురం నందు 30 సంవత్సరములకు పైగా నిర్విరామంగా చేసి ఎంతోమందికి నేత్రదానాన్ని ప్రసాదించాలని తెలిపారు. ఏపీ జి డి ఏ ప్రెసిడెంట్ ఆచార్య డాక్టర్ రామస్వామి నాయక్ మాట్లాడుతూ ఈరోజు ఆప్తల్మాలజీ డిపార్ట్మెంట్ ఇంత అభివృద్ధి పథంలో పయనిస్తుంది అంటే దానిలో డాక్టర్ పద్మావతి మేడం గారి కృషి ఎంతో ఉందని తెలిపారు. ఆ తరువాత ఏపీ జిడిఏ ఆధ్వర్యం లో , వివిధ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో డాక్టర్ సి జి పద్మావతిని శాలువా పుష్పగుచ్చాలు, జ్ఞాపకాలతో అనేక మంది సన్మానించారు. డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ భగవంతుడు ప్రసాదించిన వైద్య వృత్తిని అంతఃకరణ శుద్ధితో నిర్వహించి నా వృత్తి ధర్మాన్ని దైవసం కల్పంగా భావించి సుమారు 30 సంవత్సం˜ముల కు పైగా ప్రభుత్వ ఉద్యోగాన్ని నిర్వహించానని, నాకు తోడ్పాటు అందించిన అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లకు, ఆంధ్ర ప్రదేశ్ నర్సింగ్ హెూమ్ అసోసియేషన్ డాక్టర్లకు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డాక్టర్ అసోసియేషన్ సభ్యులకు, ఉమెన్స్ వింగ్ డాక్టర్లకు, ప్రభుత్వ వైద్య కళాశాల, సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్లకు ఇతర సిబ్బం దికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ అక్బర్ సాహెబ్, డాక్టర్ కొండయ్య,డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ , ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ కేఎల్ సుబ్రమణ్యం, ఆచార్య డాక్టర్ శారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ నవీన్, కంటి వైద్య విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై ఎం ఎస్ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ కె వి మానస, డాక్టర్ దివ్య, డాక్టర్ శ్రీనివాస ఫణి, డాక్టర్ భవాని శంకర్, ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

## నేరచరితుడు దగ్గుపాటి వెంకటప్రసాద్‌ను గెలిపిస్తే విధ్వంసమే

- ప్రశాంతగా ఉన్న అనంతలో హత్యలు, భూకబ్జాలు పెరిగిపోతాయి
- వైఎస్ఆర్‌సీపీ జిల్లా నాయకులు మహానందిరెడ్డి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో 2015లో జరిగిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు భూమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి హత్యకేసులో ప్రధాన ముద్దాయి, దౌర్జ్యానపరుడు అనంతపురము అర్బన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటప్రసాద్‌ను గెలిపిస్తే ప్రశాంతంగా ఉన్న అనంతపురము నగరంలో హత్యలు, భూకబ్జాలు, అరాచకాలు పెరిగిపోతాయని వైఎస్ఆర్‌సీపీ జిల్లా నాయకులు మహానందిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన నగరంలోని వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నా సోదరుడు భూమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డిని 2015లో అప్పటి రాప్తాడు ఎంపీపీగా ఉన్న దగ్గుపాటి వెంకటప్రసాద్ బి.హరి, షేక్షావలి, రంగనాయుడు, కమల్‌బాబు, వెన్నపూస గోపా ల్‌రెడ్డి తదితరులకు రూ. 25 లక్షలు డబ్బు, ఒక కారు సూపారి ఇచ్చి హత్య చేశాయించారన్నారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయి దగ్గుపాటి వెంకటప్రసాద్‌పై 2015లో రాప్తాడు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. 2018లో చార్జీషీట్‌లో ఎంపీపీ దగ్గుపాటి వెంకటప్రసాద్‌ను మేనేజ్ చేసి తన పేరును తొలగించుకున్నారన్నారు. దీనిపై తాము మళ్లీ కోర్టులో కేసు వేశామన్నారు. దగ్గుపాటి ప్రసాద్ హైకోర్టుకు వెళ్లి ఈ కేసులో స్టే తెచ్చుకున్నారు.

అరాచకవాది, భూకబ్జాదారుడు దగ్గుప్రసాద్ అన్నారు. 20 సంవత్సరాల క్రితం రూ.4వేలు జీతానికి స్లిఫాన్ డ్రగ్స్ కంపెనీలో పనిచేసిన దగ్గుపాటి,నేడు వందల కోట్ల రూపాయిలు ఎలా సంపాదించాడని, పీవీ పాలిమర్స్ కంపెనీ ఎలా నడుపుతున్నాడో బయటపెట్టాలన్నారు. అనంత నగర ప్రజలు ప్రశాంతతను కోరుకుంటారని, దగ్గుపాటి ప్రసాద్‌ను ఓటు వేసి గెలిపిస్తే నగరంలో అరచాకాలు సృష్టిస్తాడని, భూకబ్జాలు పెరిగిపో తాయని, సామన్యులకు రక్షణ ఉండదని ఆయన తెలిపారు.

## గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా ఉన్న 9 రాష్ట్ర ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 3వ తరగతిలో ప్రవేశాలకు, 4,5,6,7,8, 9వ తరగతిలో బ్యాక్‌లాగ్ కింద ఖాళీ సీట్ల ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజినేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్లు కావాల్సిన గిరిజన బాల, బాలికలు సంబంధిత పాఠశాలల్లో మే 1 నుండి 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రతి గిరిజన పాఠశాలలో 3వ తరగతి ప్రవేశాల కోసం ఒక్కొక్క గిరిజన పాఠశాలలో 40 సీట్లు ఉన్నాయని, ఇందులో గిరిజన విద్యార్థులకు 30 సీట్లు,ఎస్సీ విద్యార్థులకు 5 సీట్లు, బీసీలకు -2 సీట్లు, ఓసిలకు -01, ఏఈవో-01 సీటు, ఎస్టీ,పీటీజీ,పీహెచ్‌సీ-01 రిజర్వేషన్ పద్ధతిలో సీట్ల భర్తీ జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన గురుకుల పాఠశాలల్లో 4,5,6,7,8,9 తరగతులల్లో ఖాళీ సీట్లకు వివరాలకు సమీపంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ఎర్రగుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో పర్యటించి బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అలాగే గ్రామంలో సిసి రోడ్లు, ఇంటింటికి మంచినీటి కుళాయి, వీధిలైట్లు, మురికి కాలువల ఏర్పాటు, తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ సోదరి బండారు కిన్నెర శ్రీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమలో బోలె పాండు చల్ల నాగరాజు తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.





## టిడిపిలో 80 కుటుంబాల చేరిక

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండల వ్యాప్తంగా అధికార వైసిపితో పాటు ఇతర పార్టీలకు చెందిన 80కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి అలిమినేని సురేందర్ బాబు సోమవారం రెండవరోజు మండలంలో పలు గ్రామాల్లో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, వైసీపీకి చెందిన పలు కుటుంబాల వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ అలిమినేని సురేందర్ బాబు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాబోయేఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు ప్రజా సమస్యలను పరిష్కరించి నియోజకవర్గ ప్రజల కళ అయిన బిటిపి బ్రాంచ్ కెనాల్ కాల్వపనులు పూర్తి చేస్తారన్న నమ్మకంతో అలిమినేని సురేంద్రబాబు నాయకత్వంలో పార్టీలో చేరామన్నారు.

## కదిరి అభివృద్ధి బాధ్యత నాది



### ఫుల్ జోష్ గా సాగిన కందికుంట ఎన్నికల ప్రచారం

### కందికుంట సమక్షంలో పార్టీలోకి కొనసాగుతున్న చేరికల పర్వం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** కదిరి నియోజకవర్గం పై తనకు పూర్తిస్థా యిలో అవగాహన ఉందని.. ఏ మండలం లో ఏం అభివృద్ధి చేయాలన్నది తనకు బాగా తెలుసు అని.. అందుకే కదిరి నియో జకవర్గ అభివృద్ధి బాధ్యత తనదిగా.. ఎమ్మెల్యేగా గెలిపిం చాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ప్రచార కార్యక్రమం మొదలవ గానే.. గ్రామాల ప్రజలు ఫుల్ జోష్ గా ముందు కు సాగుతూ ప్రచార కార్యక్రమంలో పాల్గొం టున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ గ్రామ శివారులోకి చేరుకోగానే వందలాదిమంది కార్యకర్తలు అభిమానులు గ్రామాల ప్రజలు గ్రామ శివారులకు చేరుకొని మేళ తాళాలు డప్పు వాయిద్యాలతో.. పూల మాలలు వేసి సన్మా నించి ఘనస్వాగతం పలకడం జరుగు తోంది. సోమవారం గాండ్లపెంట మండలంలోని గొడ్డు వెలగల పంచాయతీ లోని దాసరవాండ్లపల్లి, గేదర్ల ,పల్లె వాండ్లపల్లి, గుండెవాండ్లపల్లి, ఎర్రగోదులపల్లి, వంకలోపల్లి తో పాటు టీ. పెద్దతండా, సాదుల వాండ్లపల్లి, పోతినే పల్లి, తుమ్మల భైలు, గరుగుతాండ గ్రామాలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. కందికుంట రాక సందర్భంగా టిడిపి నాయకులు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆయన మాట్లా డుతూ .. గొడ్డు వెలగల పంచాయ తీలో చాలా గ్రామాలకు రహదారి సౌకర్యం ఉండేది కాదని.. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామాలకు తారు రోడ్ల మంజూరు చేయడం జరిగిందని.. కానీ వైసీపీ ప్రభుత్వం తమ ప్రభుత్వ హయాంలో రోడ్లు వేయడం జరిగిందని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది శూన్యమ న్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీర్చడానికి సొంత నిధులు వెచ్చించి దాహార్తిని సైతం తీర్చ డం జరిగిం దన్నారు. వచ్చే ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైన వని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూ చించారు. అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పార్టీ కందికుంట కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కందికుంట సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ సీఎం కొండయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, మాజీ ఎంపీపీ గంగరాజు,ఎంపీటీసీ జయ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ చిరంజీవి, సర్పంచులు శివప్ప నాయుడు, చంద్ర, గజ్జల సిద్ధార్థ రెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, రంగస్వామి రెడ్డి, రంగధామిరెడ్డి, దొనికొండ ఆనంద్, శేఖర్, బాబాసాబ్, బత్తల నాగేశ్వర, మధు, బోర్ వెల్స్ రవి, ఐటిడిపి పవన్, అక్రమ్ భాష, బాబ్జిన్, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

**గుత్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అక్రమ కేసులు అరాచక పాలనతో కొనసాగుతున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తమ ఓటుతో బుద్ధి చేప్పాలని యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్, అలురూ మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గ కూటమి టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం తరుపున గుమ్మనూరు ఈశ్వర్ గుమ్మనూరు నారాయణ సోమవారం మండలంలోని బసినేపల్లి తాండ, బసినేపల్లి, లచ్చానిపల్లి గ్రామంలో తేదేపా నాయకులతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వేళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తు తేలుగుదేశం పార్టీ కి ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి. చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత పెదల ఆభ్యున్నతి చెందలాంటే చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర ముఖ్యమంత్రి గా చేసుకోవల్సిన బాధ్యత ఎంత్తేన ఉందన్నారు. అంతేకాకుండా గుంతకల్లు నియోజకవర్గం కూటమి టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాంను ఎమ్మెల్యే గా, యంపి గా అంబికా లక్ష్మీ నారాయణ ను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటే గ్రామీణా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు తాగునీటి సమస్యలు పరిష్కారం అవుతాయని అయన తెలిపారు. వైకాపా పాలనలో విసిగి పోయిన ప్రజలకు ఇదో మంచి అవకాశం ప్రతి ఒక్కరు అలోచించి టిడిపి కి ఓటు వేయాలని అయన కోరారు. బసినేపల్లి తాండలో శ్మశాన వాటిక డ్రైనేజీ లు రోడ్లు సమస్యలు తెలిపారు. కాగా గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే అయిన వెంటనే గ్రామంలో నేనకొన్న శ్మశాన వాటిక రోడ్లు సమస్యలు పరిష్క చేస్తామని అయన తెలిపారు. లచ్చానిపల్లిలో తాగునీటి ఎద్దడి తో ఇబ్బందులు పడుతున్నామని గ్రామానికి తాగు నీటి ట్యాంక్ మంజూరు చేయాలని కొరాగా ట్యాంక్ మంజూరు చేయడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం బసినేపల్లి లో నాగేంద్రు తో పాటు పలువురు గుమ్మనూరు నారాయణ అద్వర్యంలో టిడిపి చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దిల్కాశీనా, టిడిపి పట్టణ మండల కన్వీనర్లు రవిశంకర్ గౌడ్, బర్థివలి, సూర్య ప్రతాప్, గోవిందు, మాజీ యంపిపి వీరభద్రయ్య, శ్రీనివాస్ యాధవ్, పల్లా సాంబశివ యాధవ్, గోవర్ధన్ గౌడ్, సుధీర్ గౌడ్, పులికొండ, తిరుపాలు నాయక్, తిరుపాలు మస్తాన్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మంచినీరు అందించి మహిళలకు

## అండగా ఉంటా

### బిటిపి కాలువ పనులు టీడీపీ కే సాధ్యం

### - ఎన్నికల రోడ్ షోలో అమిలినేని



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు తాగునీరు మండల అందరికీ అండగా ఉండాలని కళ్యాణ్ దుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అలిగినేని సురేందర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలో రెండవరోజు రోడ్డు షో కార్యక్రమ నిర్వహించారు. అందులో భాగంగా బండమీదపల్లి, నిజవల్లి, వెంకటంపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోలో అన్ని గ్రామాలలోనూ రంగురం గుల పూలు జలుతూ బానసంచాలో ప్రజలకి డప్పుల మోతతో ప్రజలు కోర్టు కార్యక్రమానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ అనేక గ్రామంలో తాగునీటి కోసం మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఎన్నికల తరువాత తాగునీటి సమస్య పరిష్కారం చూపించి అక్క, చేలేమ్మాలకు అండగా ఉంటానని, రెండున్నరెళ్లలో కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చేరువులకు నీళ్లుఇస్తే ఇక్కడ బంగారు పంటలు పండిస్తారని, అలాంటి కలనిజం చేసి మీదగ్గరకు వచ్చి రెత్తుల కళ్ళలో ఆనందం చూస్తానన్నారు. సూపర్ సిక్స్ పథకంద్వారా ఇంటింటికి కుళాయి వేయించి తాగడానికి నీరు అందించి సమస్యతొలగిస్తా, అలాగే గ్రామలలో ఉన్నసమస్యలు పరిష్కరించి అన్నిరకాలుగా ఆదుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. అందుకు వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, కుందుర్పి మండల కన్వీనర్ ధనుంజయ, టీడీపీ సీనియర్ పెద్దనర్సింహప్ప, మాజీ ఎంపీటీసీ మల్లికర్జున, మాజీ జడ్పీటీసీ మల్లికార్జున, శ్రీనివాసులు, మాజీ కోఆప్షన్ తహిర్, రామమూర్తి నాయుడు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## జ్యోతుల మహోత్సవానికి హాజరైన చౌళూరు మధుమతి రెడ్డి



**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని చౌళూరు పంచాయతీ కారుడుపల్లి గ్రామం నందు రెండురోజులు పాటు జరిగే ఈశ్వరుడు ,వోడుసులమ్మ జాతర సందర్భంగా మొదటి రోజు సోమవారము గ్రామ మహిళలు జోతులు మోసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చౌళూరు మధుమతి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం భక్తాదులకు ప్రసాదం పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ,సర్పంచ్ నంజప్ప, ఎంపీటీసీ కృష్ణవేణివైస్ సర్పంచ్ మహీంద్రా రెడ్డి, లోకేష్ రెడ్డి,గ్రామ పెద్దలు తిమ్మా రెడ్డి, రవిమోహన్ రెడ్డి,మలేష్, ప్రభాకర్ రెడ్డి,రామక్రిష్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సొంత గూటికి 27 వ వార్డు కౌన్సిలర్..

**హిందూపురం మేజర్ న్యూస్:** తెలుగుదేశంపార్టీ 27 వ వార్డ్ ఇంచార్జ్ శశికళ జయసింహ, బూత్ ఇంచార్జు గణేష్, రవి, నాగార్జున ఆధ్వర్యంలో సోమవారం అధికార వైఎస్ఆర్సీపీ 27 వ వార్డ్ కౌన్సిలర్ నాగేంద్రమ్మని శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితురాలై తాను తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగిందని నాగేంద్రమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్, మాజీ మునిసిపల్ చైర్మన్ జె విఎస్ అనిల్, హిదాయత్, క్లస్టర్ ఇంచార్జ్ ఎన్ఆర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంత అభ్యాస వర్గ సమావేశాలు జయప్రదం : ఆపస్

అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా శాఖ 27 ,28 తేదీలలో ప్రాంత అభ్యాస వర్గ సమావేశాలు రెండు రోజులపాటు చాలా చక్కగా అద్భుతంగా విజయవంతం చేయడం జరిగినది. ఈ సమావేశం లో రెండు రోజులపాటు జాతీయ, రాష్ట్ర సంఘ పెద్దలు పాల్గొని వివిధ కాలాంశం లో ఉపాధ్యాయులకు ప్రస్తుత పరిస్థితుల దృష్ట సమాజంలో జరుగుతున్న ఒడిదుడుకులను చక్కగా పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని విద్యార్థుల దశనుంటే విద్యార్థులకు దేశభక్తి ,సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, విలువలతో కూడిన విద్య అందించి జాతీయ భావజాలంతో పని చేయాలని తెలపడం జరిగింది. మరియు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకత్వం సంఘం బలోపేత దిశగా పనిచేయాలని ఉపాధ్యాయ సమస్యలతో పాటు జాతీయ భావజాలంతో సంఘం పనిచేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కళ్యాణి , ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి, జిల్లా మహిళా కన్వీనర్ మంజుశ్రీ ,జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ , జిల్లా క్రీడా ప్రముఖ రామాంజనమ్మ ,వెంకటేశులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర శాఖ సభ్యులకు తమ విధులను తమ లక్ష్యాలను సంఘం బాధ్యతలు వివరించడం జరిగినది. వాటిని అవగాహన చేసుకుని సంఘం బలోపేతం దిశగా పయనించడానికి ఈ ప్రాంత అభ్యాస వర్గ సమావేశం చాలా ఉపయోగకరం. ఈ సమావేశాలను విజయవంతం చేసిన కాకినాడ జిల్లా శాఖకు , రాష్ట్ర శాఖకు అనంతపురం జిల్లా శాఖ పక్షాన అభినందనలు.




## గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడండి..

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : వేసవి కాలంలో ఎన్నడూ లేనివిధంగా ఎండలు మండుతున్నాయి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీపీ పురుషోత్తం రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం చిలమత్తూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పి పి మాట్లాడుతూ మండలంలోని 35 గ్రామాల్లో నీటి ఎద్దడి అధికంగా ఉన్నట్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆయా గ్రామాల్లో సత్వరమే చర్యలు చేపట్టి నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు మండల గ్రాంటు నుంచి ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ప్రత్యేకంగా బోర్లువేయించి పైపులైన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అయినప్పటికీ అక్కడక్కడ సమస్యలు వస్తున్నట్లు తెలిపారు. వాటి స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో అదికారులు పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమశాఖల ప్రగతిని వివరించారు. వాటిలో ముఖ్యంగా వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారి తేజశ్వని వివరించారు. గొర్రెలలో ఆంత్రాక్స్ వ్యాధి సోకుతోందన్నారు. వ్యాధి సోకిన జీవాల మాంసం వండుకొని తిన్నా వ్యాధి సోకే ప్రమాదం ఉందని వెటర్నరీ డాక్టర్ సూచించారు. ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ వివరించారు. ఉపాధి పనులకు తొందరగా వెళ్లి ఎండలు పెరగకనే పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రామ్ కుమార్, వైస్ ఎంపీపీలు బయప్ప, సర్పంచులు మురళీ మోహన్, శంకర్ రెడ్డి, సంధ్య ఎంపీటీసీ సభ్యులు కవిత, సనమ్ హుస్నా, కవిత, రాఘవేంద్ర రెడ్డి, ఈఓఆర్డి ఈశ్వరయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వేణు, హౌసింగ్ ఏఈ రాజేంద్ర ప్రసాద్, తదితరులు హాజరయ్యారు.



## రూ. 6.46 లక్షల నగదు పట్టివేత..

### – రెండు వాహనాలు సీజ్.. ఎస్సై నరసింహుడు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కదిరి – అనంతపురం జాతీయ రహదారిపై సోమవారం తెల్లవా రుజామున ఎటువంటి రసీదులు, ఆధారాలు లేకుండా రెండు వాహ నాలలో తరలిస్తున్న రూ. 6.46 లక్షల నగదును సీజ్ చేసి నట్లు పట్నం ఎస్సై నరసింహులు తెలి పారు. ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు సోమవారం తెల్లవారుజామున పట్నం స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై వాహనాలు సిబ్బం దితో కలిసి తనిఖీ చేస్తుండగా ఏపీ 39 యూపీ3643 నెంబర్ గల బొలెరో వాహనం తనిఖీ చేయగా అందు లో రఫీ, ఆంజనే యులు వద్దగల ఒక్క రూ. 1,79,500, ఏపీ 39 టి యు 0955 అనే ఐచర్ వాహనంలో కౌలేపల్లి అంజి దగ్గర గల రూ. 4, 66,500 నగదును స్వాధీనం చేసుకుందామన్నారు. నగదుకు సంబంధించి వారి వద్ద ఎటువంటి ఆధారాలు రసీదులో లేకపోవడంతో సీట్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



## ప్రజలకు మేలు చేసే జగనన్ననే ఎన్నుకుందాం..

### – మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు – వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు

### – కూటమి రాజకీయలను ప్రజలు నమ్మరు – టిడిపి ఓట్ల కోసం నానా తంటాలు..

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ మేలు చేసే జగనన్ననే మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామని శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. నార్పల మండలం బొమ్మ కుంటపల్లి , బి.పప్పూరు, మంగపట్నం, సోదనపల్లి, గుంజేపల్లి, నల్లపరెడ్డిపల్లి గ్రామాలలో " మన ఊరికి మన వీరా " కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులతో కలసి వీరాంజనేయులు చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలని అందుకు "ఫ్యాన్" గుర్తుకు వేసి తనను గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ..జగనన్న ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చే నాయకుడు జగనన్న ఒక్కరే అన్నారు. టిడిపి మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మేనిఫెస్టోతో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని దీన్ని అన్ని వర్గాల ప్రజలకు స్వాగతిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరియు జనసేన బిజెపి ఓట్ల కోసం నానా తండాల పడుతూ షోలు చేసుకుంటున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఎంతమందితో వచ్చినా ఆయనను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చారంటే తప్పరు అనే విషయాన్ని ప్రజలు గ్రహించారన్నారు. చేయలేని హామీలను చెబుతూ ప్రజల్ని మభ్యపెట్టడానికి టిడిపి సూపర్ సిక్స్ అబద్ధపు హామీలతో ప్రజల్లోకి వస్తుంటే ప్రజలు వారిని స్వాగతించడం లేదనే విషయం వారు తెలుసుకోవాలన్నారు. 2024 లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రాష్ట్రాన్ని మరింత సంక్షేమం అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నడిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ మారినందుకు అరటి తోటకు నిప్పు

### – మండలానికి ప్రాకిన విష సంస్కృతి –కాలిపోయిన అరటి తోటను పరిశీలించిన ఎంపీపీ ఆది నారాయణ యాదవ్, రాజగోపాల్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ మండలం లోని నాగారెడ్డిపల్లి చెందిన రమణ అనే సామాన్య రైతు. ఇటీవల ఆయన వైఎస్ఆర్సిపిని వీడి భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది. దీనిని సహించలేని వైకాపా నాయకులు ఫ్యాక్షన్ విష సంస్కృతి తో చేతికొచ్చిన అరటి పంటను నిప్పు పెట్టడం తో తోటంతా కాలిపో యింది. ఆటవిక అనాగరిక చర్యని, చర్య లను ప్రజలు గమ నిస్తున్నారని వారికి తగిబుద్ధి చెబుతారని ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ పేర్కొన్నారు. సోమ వారం మండల పరిధి లోని నాగారెడ్డి పల్లికి చెందిన రమణ అనే రైతుకు చెందిన అరటి తోటను గుర్తుతెలియ వ్యక్తులు తెల్లవారు జామున నిప్పు పెట్ట డంతో సమాచార మందుకున్న వీరు గ్రామాన్ని సందర్శించి రైతును పరామర్శించి పంట నష్టం పోయిన తోటను పరిశీలిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని నాగారెడ్డిపల్లికి చెందిన రమణ సామాన్య రైతు అని, వివాద రహితు డని, తనకున్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేసు కుంటూ జీవనం సాగిస్తున్నాడని, గతంలో వైకాపా పార్టీకి సాను భూతిపరుడుగా ఉండేవాడని, కొద్దికాలం క్రితం వైకాపాను వీడి బిజెపిలోకి చేరాడు అన్నారు. ఇది సహించలేని వైకాపా నాయకులు రమణ ను ఆర్థికంగా దెబ్బతీయాలన్న విద్వేష కుట్రతో లక్షలాది రూ పాయలు అప్పుచేసి సాగు చేసిన రెండు న్నర ఎకరాల లోని అరటి తోటను అగ్నికి ఆహుతి చేయడం దారుణం అన్నారు. పంట చేతికొచ్చిన సమయంలో ఇటువంటి దుర్ఘటన జరగ డంతో రైతు దిక్కు తోచని స్థితిలో ఉన్నాడన్నారు. ఈ ప్రమా దంలో పది లక్షలకు పైగా రైతు నష్టపోవడం జరిగిందన్నారు. పచ్చని చెట్లు నరకడం పంట పొలాలను ధ్వం సం చేయడం ఆటవిక సంస్కృతి అని. అది ఒక విష సంస్కృతి అని అది మండలాల్లో వ్యాపించడం ఆందో ళన కలిగిస్తోందని వారన్నారు. వంట నష్టపోయిన రైతుకు అండగా ఉంటామని రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసు కుంటామని వారు తెలిపారు. అనంతరం అగ్నికి ఆహుతి అయి న పంటను పరిశీలించి రైతును పరామర్శించి ధైర్యం తెలిపారు. తాము అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బీసీ ఐక్య వేదిక నాయకులు కొట్టాల శ్రీరాములు, ఇందుకూరు ఓబిరెడ్డి, బిల్లు కొల్లాయప్ప, మాజీ సర్పంచ్ రమణ, ఎంపీటీసీ మంజునాథ్, భాస్కర్, శ్రీనివాసులు బిజెపి టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ సీపీకి గిరిజనుల సంపూర్ణ మద్దతు

### – గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని గిరిజనులు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని గిరిజన ప్రజా సమాఖ్య (జిపిఎస్) జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జున నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం జి.మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్ పాలనలోనే లక్షలాదిమంది పేద గిరిజనుల కుటుంబాలకు ఆర్థికంగా, విద్యా, వైద్య, రాజకీయంగా ఎంతో మేలు జరిగిందన్నారు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైయస్సార్సీపి ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి రావాలని జిపిఎస్ జాతీయ కమిటీ,రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జున నాయక్ తెలిపారు. రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి వైయస్సార్సీపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని పార్టీ, ప్రభుత్వ పోస్టులలో గిరిజనులకు సముచిత స్థానం కల్పించిందని వారు పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ రెండు కలిసున్నా కమిషన్లను వేరు వేరు చేసి గిరిజనులకు ప్రత్యేక ఎస్టి కమిషన్ ఏర్పాటు చేసి అందులో మైదాన ప్రాంతానికి చెందిన గిరిజన నేతలకు ఎస్టీ కమిషన్ మెంబర్, టీటీడీ బోర్డు మెంబర్ మరియు ఒక ఎమ్మెల్సీ తోపాటు అనేక నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థలలో కూడా రిజర్వేషన్ కల్పించినటువంటి ఏదైనా పార్టీ ఉంది అంటే అది కేవలం వైసిపి పార్టీనే ఉందన్నారు. గిరిజనుల గురించిగాని, గిరిజన సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకి లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న గిరిజన మేధావులు, మహిళలు విద్యార్థులు వికలాంగులు, కర్షక కార్మికులు ప్రతి ఒక్కరూ వైయస్సార్సీపి బలపరిచిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.





## ఈ.వీ.ఎం స్ట్రాంగ్ రూమ్ .. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ..

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : పోలింగ్ కేంద్రాలు, ఈ.వీ.ఎం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి పోలింగ్ కేంద్రాలు, ఈ . వీ.ఎం. స్ట్రాంగ్ రూమ్ లు ,కౌంటింగ్ కేంద్రాల వద్ద స్థానిక పోలీసులు, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ గారు సూచించారు. సోమవారం హిందూపురంలోనే బిట్స్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరాలు మరియు నిరంతరం బందోబస్తు చేపట్టే గార్డ్ సీసీ కెమెరాలు తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం కొట్నూర్, హిందూపురంలోనే ఎంజీఎం, రహమంతపూర్ , మోడల్ కాలనీ ,పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక పోలీసులు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు స్ట్రాంగ్ రూమ్ వద్ద ప్రహర చేస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, కౌంటింగ్ కేంద్రాలు పరిసరాలు మరియు నిరంతరం బందోబస్తు చేపట్టే గార్డ్ పాయింట్ , సీసీ కెమెరాలు తదితర పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సరిహద్దులో ఉన్న బోర్డర్ చెక్ పోస్ట్ లను పరిశీలించారు. సిబ్బంది నిరంతరం వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. నగదు, మద్యం మొదలగునవి పట్టుబడిన తక్షణమే అధికారులకు సమాచారం అందించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండ అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని పలు అంశాలపై ఎస్పీ సూచనలు చేశారు. ఎస్పీ వెంట డిఎస్పి కంజక్షన్, సిఐలు శ్రీనివాసులు, రియాజ్ అహ్మద్ ఈరన్న ,శ్రీనివాసులు, ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.

## రామచంద్ర యాదవ్‌పై రాళ్లదాడి పిరికిపంద చర్య : దాకరాజు




తాడిపత్రి మేజర్ న్యూస్ : చిత్తూరు జిల్లా సదుం మండలం ఎర్రతివారిపల్లెలో బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కాన్వాయ్ పై మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు చేసిన రాళ్లదాడిని తాడపత్రి నియోజకవర్గ బీసీవై పార్టీ అభ్యర్థి డాక రాజు తీవ్రంగా ఖండించారు. అనంతరం బిసివై పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎర్రతివారిపల్లి మంత్రి పెద్ది రెడ్డి సొంత గ్రామం కావడంతో బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ప్రచారాన్ని అడ్డుకొని ప్రచార రథంపై దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు. ఓటమి భయంతోనే దాడులకు పాల్పడుతున్నారు అన్నారు. బీసీవై పార్టీ నేతలకు సంబంధించిన 10 వాహనాలపైనా రాళ్లు వేయడంతో ఈ ఘటనలో వాహనాలన్నీ ధ్వంసం మయ్యాయి. బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ పాటు పలువురు కార్యకర్తలకు గాయాలవడం చాలా బాధాకరమన్నారు.పోలీసులు ఇలాంటి చర్య తీసుకోకుండా మంత్రి పెద్ది రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ధ్వజమెత్తారు. ఏది ఏమైనా ఎన్ని అడ్డంకులు ఎదురైన రామచంద్ర యాదవ్ గెలుపు తథ్యం అన్నారు.

## వడదెబ్బకుగురై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ పాత ఊరికి చెందిన మోపురి చంద్రశేఖర్ కుమారుడు ప్రనీత్ కుమార్ (24) వడదెబ్బకు గురై మృతి చెందాడు. పాత ఊరికి చెందిన మోపురి చంద్రశేఖర్ అనంత పురంలో నివసిస్తు న్నాడని, అతని కుమారుడు ప్రణీత్ కుమార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచే స్తున్నాడని, ఆదివారం పుణ్యక్షేత్రాల సందర్శ నకు వెళ్లాడని స్వగ్రామానికి రాగానే వడ దెబ్బకు గురి కావడం తో చికిత్స నిమిత్తం బెంగళూరు తరలిం చారని సోమవారం చికిత్స పొందుతూ మరణించారని మృతుని బంధువులు తెలిపారు.

# జగన్మోహన్‌రెడ్డి అంటే ఒక నమ్మకం

**- చెప్పిందే చేస్తాడు... చేసేదే చెప్తాడు - ఎన్నికల ప్రచారంలో కదిరి వైకాపా నాయకులు ఇస్మాయిల్, సాదత్ అలీ ఖాన్**

తనకల్లు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటే ఒక నమ్మకం.. నవరత్నాల ప్లస్ మే నిఫెస్టో ద్వారా మరో సారి నిరూపించారని వైయస్సార్సీపి మాజీ సమన్వయకర్త ఇస్మా యిల్, సాదత్ అలీ ఖాన్ లు పేర్కొన్నారు. సోమవారం మండలం లోని సి ఆర్ పల్లి, గోపిరెడ్డిపల్లి, తోట్లివారి పల్లి, తురకవాండ్లపల్లి కొట్టువారిపల్లి గ్రామా లలో ఎన్నికల ప్రచా రంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి కరప త్రాల పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, కదిరి ఎమ్మెల్యేగా మక్బూల్ అహ్మద్ లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట ర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి విడుదల చేసిన నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో ప్రజలకు అదనపు ప్రయోజ నకరాన్ని చేకూర్చే విధంగా ఉందన్నారు. ప్రస్తుతం 3000 ఇస్తున్న పింఛన్ ను 3500 పెంచడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు వలే సాధ్యం గాని హామీలను ఇచ్చి తీర ప్రజల ఎంతో ఆశతో అధికారం కట్టబెడితే అధికారంలో వచ్చిన తరువాత ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇవ్వలేదని, ఏవైతే ప్రజలకు మేలు చేస్తాయో ఆ పథకాలే చెప్పారని మధ్యలో ఆగిపోకుండా ప్రజలకు మేలు చేకూరే విధ ముగా



కొనసాగిస్తామో వాటిని మాత్రమే ప్రజలకు వాస్తవ రూపంలో ఎన్నికల ప్రచార మ్యానిఫెస్టోలో తెలియజేయడం జరిగిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి శాంత మ్మను ఎమ్మెల్యే అభ్య ర్థి మక్బూల్ అహ్మద్ ల ఫ్యాన్ గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ కృష్ణారెడ్డి స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి, లక్ష్మీనారా యణ రెడ్డి చంద్ర మోహన్, భక్తవత్సల రెడ్డి, సంజీవరెడ్డి అశోక్ రెడ్డి రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న చెప్పాడంటే హామీలు అమలు కావాల్సిందే..

**- సాధ్యమయ్యే హామీలనే మేనిఫెస్టోలో జగనన్న ప్రకటన - వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి**

కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటేనే రాష్ట్ర ప్రజలకు నమ్మకం భరోసా అని.. ఆ భరోసాతోనే వచ్చే ఎన్నికల్లో అమలు చేసే హామీలపై స్పష్టమైన ప్రకటన చేసి మేనిఫెస్టో విడుదల చేసినట్లు వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చెప్పారంటే ఆ హామీ అమలు చేస్తారన్నారు. వజ్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ఓ బూట కమని.. ఎన్ని కలు అయిపోతానే ఆ మళ్లీ కనిపించదని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఇంతగా అభిమానిస్తున్నారంటే అందుకు కారణం ఆయన ఇచ్చే పెద్ద భరోసాని అని తెలిపారు. చంద్రబాబు లాగా అధికారం కోసం లేనిపోని అబద్ధపు హామీలు ఇవ్వడం లేదు.చేసిన మంచిని ప్రజలకు గుర్తు చేస్తాము. చేయబోయే మంచిని వివరి స్తాము.ఇష్టం వచ్చి నట్లు అధికారం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేసిన బాబును ప్రజలు మళ్ళీ నమ్మే పరిస్థితి లేరు అని తెలిపారు. ఈ నాలుగు సంవత్స రాలలో కరోనా వల్ల 40000 కోట్ల ఆదా యం పోయినా , నేరు గా ప్రజల అకౌంట్లో 2.3 లక్షల కోట్లు సంక్షే మానికి వేశారు. మరి ఇదే బడ్జెట్ ఉన్న టీడీపీ ప్రభుత్వం ఈ సంక్షే మ కార్యక్రమాలు డబ్బులు ఎం చేసింద న్నారు. చంద్ర బాబు చేసిన అప్పులకు వడ్డీలు కూడా ఇప్పటి ప్రభుత్వం వడ్డీలు కడుతూ ఉందన్నారు.30 వేల స్కూల్స్ అత్యాధునిక సదు పాయాలతో రూపు రేఖలు మార్చేసి నిరుపేదలకు ఇంగ్లీష్ మీడియం చెప్తు న్నారు .పదివేల మెగావాట్ల సోలార్ విద్యుత ప్లాంట్ కర్నూల్ లో సిద్ధం అవు తుంది .ఏ ఒక్క పనికీ కనీసం మండలానికి కూడా పోయేపని లేకుండా అన్నీ ఇంటి దగ్గరే చేస్తున్నారు .అది అభివృద్ధి కాదా ?రూపాయి లంచం లేకుండా అన్నీటిని లబ్దిదారులకు చేరు స్తున్నారు.. అభివృద్ధి కాదా ?19 మెడికల్ కాలేజీలు , సూపర్ స్పెషాలిటీ ఆసు పత్రులు సెరవేగంగా సిద్ధం అవుతు న్నాయి. అది అభివృద్ధి కాదా ?ప్రతీపేదవాడు కార్పొ రేట్ వైద్యం పొందు తున్నాడు .అది అభి వృద్ధి కాదా ?



శ్రీ సిటీలో అనేక కొత్త సంస్థలు కార్యకలా పాలు ప్రారంబి స్తున్నాయి .అది అభివృద్ధి కాదా ? వెలుగొండ నిర్మాణం ఆఖరి దశకి వచ్చింది . అది అభివృద్ధి కాదా ? గత ప్రభుత్వ చేసిన పాపాభారాలని మో స్తూ కూడా పోలవరం ముందుకు సాగు తుందన్నారు. కోస్టల్ కారిడార్ కింద 1000 కిలోమీటర్ల పొడవునా అనేక పోర్టులు, దానికి సంభందిత వ్యాపార కార్యకలాపాలు మొదలవుతున్నాయమీ తెలిపారు. వందల ఏళ్లుగా ఉన్న ఉద్దాన కిడ్నీ బాధితుల సమ స్య ఒక కొలిక్కి వస్తుం దని, అభివృద్ధికాదా ఏనాడూ అధికారం మొహం చూడని అనేక వర్గాలు, జాతులుని అందలం ఎక్కిం చాడన్నారు. రాజకీయం గా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ఇతర రాష్ట్ర లు కూడా మన ప్రభుత్వ విధానాలు తమ రాష్ట్రం లో పెట్టు కుంటున్నారు అంటే ఆలోచించండి. విద్య వైద్య రంగాల్లో మార్పులు, సచివాలయాలు ద్వారా మీ ఇంటి ముందు కు వచ్చిన పాలన చూడం డి. అంతే గానీ ఈ పచ్చ మీడియా విష ప్రచారం లో పడి రాష్ట్రం లో ఎదో అయి పోయింది అని అభివృద్ధి నీ ఆప కుండా ఈ రాష్ట్రానికి మంచి జరుగుతున్న సైకో ల గా విష ప్రచారం చేసే చంద్ర బాబు లాంటి విష కుల పాలకుల రాజకీయ నాయకుల్ని రాష్ట్రం నుండి తరిమి కొట్టేలా పిలుపునిచ్చారు.

# టీడీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యం..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** పామిడి, తెలుగుదేశం పార్టీతోనే ముస్లిం మైనార్టీల అభ్యున్నతి సాధ్యప డుతుందని మాజీ మంత్రి, గుంతకల్లు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణస్వామి కుమారుడు గుమ్మనూరు మదన్ పేర్కొన్నారు. పట్టణంలోని 13, 14, 18వ వార్డులలో సోమ వారం టీడీపీ ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ ఓటును అభ్యర్థించారు. అలాగే ముస్లిం మైనార్టీలకు టీడీపీ హయాంలో చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దాసరి లక్ష్మీకాంతమ్మ, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, మాజీ కౌన్సిలర్లు చెన్నవరం మహబూబ్ బాషా, మారుతి,మాజీ ఎంపీటీసీ నల్లబోతుల శ్రీనివాసులు, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## సింహ వాహనంపై చౌడేశ్వరీ దేవి భక్తులకు దర్శనం

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం చౌడేశ్వరీ దేవి సింహ వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు . కొలిమి రాళ్లపల్లి గ్రామానికి చెందిన జడ్పిటిసి కవితమ్మ శివశంకర్ రెడ్డి, వరుణ్ తేజ్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉత్సవ నిర్వహకులు , ఉభయధారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అమ్మ వారు సింహ వాహ నంపై మంగళ వాయి ద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాల చేస్తూ పుర వీధులు గుండా ఊరేగింపుగా గ్రామ నడిఓడ్డున వున్న ఉట్టి వరకు ఊరేగింపు నిర్వహిం చడం జరిగింది. అనంతరం ఉట్టి దగ్గర అమ్మవారికి ప్రత్యేక పూజలు గావిం చారు. దర్శనం కోసం భక్తులు పసుపు, కుంకుమ, టెంకాయలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా పలువురు భక్తులు కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలు నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగ కుండా ఎస్ఐ మగ్బూ ల్ బాషా ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసిపి మేనిఫెస్టో బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి

### – విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక..



హిందూపురం మేజర్ న్యూస్: జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో బడుగు బలహీన వర్గాలకు ఓ వరంలా వుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. రెండు రోజుల క్రితం 2024 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేశారని ఆ మేనిఫెస్టో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పింఛన్లను రూ.3000 నుండి 3500 వరకు, రైతు భరోసా రూ.13 వేల నుండి రూ.16 వేలకు పెంచడం ఇటు రైతులకు, అటు పింఛన్దారులకు ప్రయోజనం లభిస్తుందని ఆమె అన్నారు. రైతులకు రుణమాఫీ విడుదల చేయడం లేదని ప్రతిపక్షాలు విమర్శించడం తగదని రుణమాఫీ చేయడానికి రూ 37 వేల కోట్లు అవసరం ఉందని అంత భారీ బడ్జెట్ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాలకు ఆర్థిక భారం పడుతుందని ఆమె గుర్తు చేశారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో టిడిపి విడుదల చేసిన మేనిఫెస్టో అమలు చేయలేక చేతులెత్తేసిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలకు చేయగల సంక్షేమ పథకాలు అమలు చేసే పథకాలు మాత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, కొండూరు వేణుగోపాల్ రెడ్డి , కొటిపి హనుమంత్ రెడ్డి ,హిందూపురం మండల ఉపాధ్యక్షులు రాచపల్లి రఘునాథ్ రెడ్డి, 6 వ వార్డు మల్లికా భాను,రాష్ట్ర కార్యదర్శులు, రాష్ట్ర డైరెక్టర్లు,మార్కెట్ యాడ్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మండల,టౌన్ కన్వీనర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు,కన్వీనర్లు ,వార్డు ఇన్చార్జులు, వార్డు మెంబర్లు,కో ఆప్షన్ మెంబర్స్, సింగిల్ విండో అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, అగ్రికల్చర్ బోర్డు చైర్మన్లు, అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు నాయకులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు,గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు తది తరులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తు కోసం టిడిపికి ఓటు వేద్దాం

### – తెలుగు యువత మండలాధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్



తనకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ పునాది యువశక్తి అని అలాగే ఏ రంగంలో అయినా ఉజ్వల భవిష్యత్తు అందుకో వాలనుకునే యువ తకు టిడిపి పాలన ముందుంటుందని తెలుగు యువత మండలాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలో తెలుగు యువత ఆధ్వ ర్యంలో ఇంటింటా కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాలతో పాటు, తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు చేసే సేవల గురించి వివరి స్తూ చంద్రబాబు నాయుడుని ముఖ్య మంత్రి, కందికుంట వెంకటప్రసాద్ ను ఎమ్మెల్యే గా సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను కోరారు. ఈ సందర్భంగా తెలుగు యువత మండ లాధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే నిరుద్యోగులకు మెగా డీఎస్సీతో పాటు, 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, వాలంటీర్లకు రూ. 10 వేల రూపాయలు వేతనం కల్పిస్తుందన్నారు. మారుతున్న శాస్త్ర విజ్ఞానానికి అనుగుణంగా ఎప్ప టికప్పుడు తనను తాను తీర్చిదిద్దుకునే నిత్య విద్యార్థిగా పిలవ బడే నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ నాయకత్వంలో యువత భవితకు భరోసా ఇవ్వగలిగిన ఏకైక పార్టీగా తెలుగు దేశం పార్టీ గుర్తింపు తెచ్చుకుందన్నారు. అలాంటి యువ నాయ కుడైన కదిరి నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఈసారి అసెంబ్లీకి పంపాల్సిన అవసరం ప్రతి ఒక్క యువతి, యువకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పులి మహేష్, మధుకర్ నాయుడు, ప్రశాంత్ నాయుడు, ఖాజా ఖాన్, కిషోర్ గౌడ్, రామచంద్ర, తోట కిషోర్, సానే రామాం జులురెడ్డి, సిద్దు గౌతమ్, వాల్మీకి వినో ద్, అశోక్, రవీంద్రరెడ్డి, ఉపేందర్ రెడ్డి, మురళి, శంకర్ నాయుడు, ప్రసాద్ (మోటు) శంకర్ రెడ్డి, జియా, శ్రీరా ములు, నరసింహనా యుడు, రమణప్ప నాయుడు, సయ్యద్ వలి, శంకర్ నాయక్, మహేష్ నాయక్, బాలాజీ నాయక్ తదితర యువకులు పాల్గొన్నారు.